ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం



➢ 2వ పేజిలో..

THURSDAY 14TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 57 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 14 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 57 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

- దేశంలో ఏకకాలంలో సోదాలు
- ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన




న్యూఢిల్లీ,మే13 దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు.సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గఢ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరిం చినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు,

➢ మిగతా 2వ పేజిలో..



## హైదరాబాద్‌లో ఉబర్ ఎక్సలెన్స్ సెంటర్

- ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పోరేట్ ఆఫీస్
- సిఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి

హైదరాబాద్,మే 13 హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో

➢ మిగతా 2వ పేజిలో..

## తప్పు చేస్తే ఎంతటి వారైనా శిక్షార్హులే

- బండి భగీరథ్ విషయంలో వెనకడుగు లేదు
- మంత్రి సీతక్క స్పష్టీకరణ

## విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

- తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు
- విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె
- అనాడిఎంకె చీలిక వర్గం టివికెకు అనుకూల ఓటు
- ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్



చెన్నై,మే13 తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు

➢ మిగతా 2వ పేజిలో..



## పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం


- వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు
- ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్
- ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

పుదుచ్చేరి,మే13 కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ

➢ మిగతా 2వ పేజిలో..

## ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

- ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మరణించినట్లు వెల్లడి
- ప్రతీక్ మృతికి అఖిలేశ్, సిఎం యోగి సంతాపం



లక్నో,మే13 సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) హఠాన్మరణం చెందారు. బుధవారం ఉదయం 6:15 గంటల సమయంలో ప్రతీక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను లక్నో ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రతీక్ యాదవ్ మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాథమిక పరిశీలనలో ఆయన శరీరంపై ఎటువంటి గాయాల గుర్తులు కనిపించలేదని వైద్యులు పేర్కొన్నారు. మరణానికి గల కారణాన్ని నిర్ధారించడానికి కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ వైద్యుల బృందం మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించనుంది. ప్రతీక్ యాదవ్..

➢ మిగతా 2వ పేజిలో..

## పొదుపు సూత్రాలు తెలంగాణకు నిధులు మాత్రం ఆంధ్రాకా ..?

- ప్రధాని తీరుపై మండిపడ్డ కవిత
- భగీరథ్ పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్




హైదరాబాద్,మే13 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ

➢ మిగతా 2వ పేజిలో..

## క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ..కెటిఆర్ ట్వీట్




హైదరాబాద్,మే13 తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు.

# బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

**6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం**

న్యూఢిల్లీ,మే13 బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

### ములాయం చిన్నకొడుకు
# ప్రతీక్ హఠాన్మరణం

మూలాయం సింగ్ యాదవ్ రెండో భార్య కుమారుడు, బీజేపీ నాయకురాలు అపర్ణా యాదవ్ భర్త. రాజకీయ కుటుంబంలో జన్మించినప్పటికీ, ప్రతీక్ యాదవ్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ రియల్ ఎస్టేట్, ఫిట్‌నెస్ రంగాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన అకాల మరణం ములాయం సింగ్ యాదవ్ కుటుంబంలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రతీక్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. దీనికి చికిత్స కూడా తీసుకుంటున్నారు. ఈరోజు ఉదయం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో యాదవ్ కుటుంబం కీలకంగా ఉన్నప్పటికీ.. ఆయన మాత్రం దూరంగా ఉండేవారు. 2011లో ప్రతీక్-అపర్ణ వివాహం జరిగింది. అయితే ఇటీవల వీరిమధ్య విభేదాలు తలెత్తాయి. అపర్ణ వల్ల తమ కుటుంబసభ్యుల మధ్య అనుబంధాలు దెబ్బతిన్నాయంటూ భార్యపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వ్యక్తిగత స్వార్థంతో తమ కుటుంబాన్ని ఆమె ధ్వంసం చేశారంటూ జనవరిలో ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశమైంది. ఈ బంధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అనుకుంటున్నట్లు, విడాకులు తీసుకుంటానని పేర్కొన్నారు. 2017లో లఖ్‌నవూ కంటోన్మెంట్ స్థానం నుంచి సమాజ్‌వాదీ తరఫున ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అపర్ణ ఓడిపోయారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున ప్రచారం చేసిన ఆమె.. ప్రస్తుతం ఆ రాష్ట్ర మహిళా కమిషన్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. తాజాగా ప్రతీక్‌ను చేర్పించిన ఆసుపత్రి వద్ద అపర్ణ కనిపించలేదు. ప్రతీక్ యాదవ్ ఈ రోజు మన మధ్య లేరు. చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ వహించేవాడు. స్వయంకృషితోనే జీవితంలో ఎదగాలని కోరుకునేవాడు. రెండు నెలల క్రితం కలిసినప్పుడు ఆరోగ్యం, వ్యాపార విస్తరణ గురించి మాట్లాడుకున్నాం అంటూ అఖిలేశ్ యాదవ్ విచారం వ్యక్తంచేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భాజపా, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ప్రతీక్ మృతికి సంతాపం తెలియజేశారు.

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం



ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

## నీట్ పేర్ లీక్‌లో సిబిఐ దూకుడు

ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. దిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది. ఈ పరీక్షా ప్రక్రియలో పాలుపంచుకున్న అధికారులతో సీబీఐ బృందం మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.

### పొదుపు సూత్రాలు తెలంగాణకు
# నిధులు మాత్రం ఆంధ్రాకా ..?

హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. ÷ఎలగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరఫున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది.అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం

ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు.

ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు.అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు.234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

# కస్టోడియల్ టార్చర్ కేసు

- జగన్‌ను వదిలే ప్రసక్తి లేదు
- డిప్యూటి స్పీకర్ రఘురామ

భీమవరం,మే13 వైసీపీ హయాంలో తనపై నమోదైన కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు. ఈ కేసుపై తాను పట్టువదలని విక్రమార్కుడిలా న్యాయం కోసం ప్రయత్నిస్తున్నానని వ్యాఖ్యానించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం తన పుట్టినరోజు అని.. తన కేసు రేపటికి ఐదేళ్లు అవుతుందని తెలిపారు. తన కేసులో మూడో ముద్దాయిగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని ప్రస్తావించారు. మొదటి ముద్దాయి విచారణకు రాయల్‌గా వచ్చి రాయల్‌గా వెళ్లిపోయారని రఘురామ విమర్శించారు. రెండో ముద్దాయిని, మూడో ముద్దాయిని ఇంకా విచారణకు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ఈ కేసులో జగన్ రెడ్డి, సునీల్ కుమార్ పేర్లు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని తెలిపారు. 2027 జూన్‌లో పోలవరం పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. పోలవరంతో పాటు తన కస్టోడియల్ టార్చర్ కేసును కూడా పూర్తి చేస్తారనే నమ్మకం తనకు ఉందని చెప్పుకొచ్చారు. తనపై మహాసేన రాజేశ్ పెట్టిన పోస్టును చూశానని తెలిపారు. జగన్ రెడ్డిని ఇప్పటివరకు తాను ఎందుకు ప్రశ్నించలేదని రాజేశ్ అడిగారని చెప్పారు. ఈ విషయంపై ఆయనతో మాట్లాడతానని అన్నారు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే ఆయన చేసిన దారుణాల గురించి తాను మాట్లాడానని చెప్పుకొచ్చారు. రచ్చబండ ద్వారా జగన్ రెడ్డిని ఓడించే వరకు మాట్లాడానని తెలిపారు.

### బండి భగీరథ్ అప్‌స్కాండింగ్...
## నగరంలో పలుచోట్ల పోస్టర్ల కలకలం

హైదరాబాద్,మే13 కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో బండి భగీరథ్ అబ్‌స్కాండింగ్ అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లలో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి' అని రాసి ఉంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని.. అతడు పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తనపై లైంగిక దాడి చేశాడంటూ భగీరథ్‌పై బాలిక ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ.. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. దీంతో ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. కేసును దర్యాప్తు చేస్తున్న సిట్.. భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు తనకు ముందుస్తు బెయిల్ ఇవ్వాలంటూ భగీరథ్.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## బైకును ఢీకొన్న కారు..ఇద్దరు మృతి

**కారులోని వ్యక్తులు వెంటనే పరార్**

హైదరాబాద్,మే13 హైదరాబాద్ నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బుధవారం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులు మౌలాలికి చెందిన గణేశ్, గంగాధర్‌గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ప్రతిరోజు కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాచారం పోలీస్ స్టేషన్ వద్ద మృతుల బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# తప్పు చేస్తే ఎంతటి వారైనా శిక్షార్హులే

- బండి భగీరథ్ విషయంలో వెనకడుగు లేదు
- మంత్రి సీతక్క స్పష్టీకరణ

మహబూబాబాద్,మే13 భగీరథ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా తాత్సారం చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోక్సో కేసు నమోదు చేశామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కారణంగా కేసు నమోదు చేయడంలో ఒక్క రోజు ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి సీతక్క ఒప్పుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన కేసు వివాదంపై మంత్రి సీతక్క స్పందించారు. కేంద్ర మంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందేనని అన్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయడం కాలయాపన కోసం కాదని, నిజానిజాలు వెలికితీయడానికేనని పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఎంతటి వారైనా పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబాలు మహిళలను గౌరవించాలని, ప్రజలను ప్రేమించాలని ఈ సందర్భంగా సీతక్క విజ్ఞప్తి చేశారు. బాలికపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నట్లు సమాచారం. బుధవారం పోలీసుల ఎదుట భగీరథ్ హాజరుకావాల్సి ఉంది. అయితే, వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నెల 15వ తేదీన విచారణకు హాజరవుతానని పేర్కొంటూ పేట్ బషీరాబాద్ పోలీసులకు, సిట్ అధికారులకు ఈ-మెయిల్‌తో పాటు భగీరథ్ ఓ లేఖ పంపించారు.

## విపక్షనేతల అంటే లెక్కలేదా ?

**మోడీ తీరుపై మండిపడ్డ్ విహెచ్**

హైదరాబాద్,మే 13 మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యం అంటే లెక్కలేకుండా పోయిందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు. భజన చేసే వాళ్లకే మోదీ.. పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. రాహుల్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తోందని మండిపడ్డారు. జనగణనలో బీసీ కాలమ్ లేకపోవడం అన్యాయమన్నారు. ఆర్ఎస్ఎస్ చేతిలో నరేంద్ర మోదీ కీలు బొమ్మగా మారారని దుయ్యబట్టారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అబద్ధమని... బీజేపీ వికాసం మాత్రమే జరుగుతోందని వీహెచ్ వ్యాఖ్యానించారు

## ఎయిర్ ఇండియా సంచలన నిర్ణయం

**పలు అంతర్జాతీయ సర్వీసులు నిలిపివేత**

న్యూఢిల్లీ,మే13 ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇంధన ధరల పెరుగుదల, గగనతల ఆంక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు మొత్తం ఆరు ప్రధాన అంతర్జాతీయ మార్గాల్లో విమానాలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన జారీ చేసింది. ఢిల్లీ-చికాగో, ముంబై-న్యూయార్క్, ఢిల్లీ-షాంఘై, చెన్నై-సింగపూర్, ముంబై-ఢాకా, ఢిల్లీ-మాలే రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో అమలులో ఉంటుందని తెలిపింది.

నష్టాల దృష్ట్యా ఇప్పటికే కొన్ని మార్గాల్లో సర్వీసులను ఎయిర్ ఇండియా తగ్గించింది. ఆ నిర్ణయాన్ని మరికొన్ని రూట్లకు విస్తరిస్తూ తాజాగా ప్రకటన జారీ చేసింది. దీని ప్రకారం ఎయిర్ ఇండియా సంస్థ ప్రతి నెలా 1,200కు పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపనుంది. వీటిలో ఉత్తర అమెరికాకు వారానికి 33, ఐరోపాకు 47, యూకేకు 57, ఆస్ట్రేలియాకు 8, ఫార్ ఈస్ట్, ఆగ్నేయాసియా, సార్క్ ప్రాంతాలకు 158 విమానాల చొప్పున నడవనున్నాయి. అలాగే మారిషస్‌కు వారానికి ఏడు విమాన సర్వీసులు ఉన్నట్లు పేర్కొంది. కాగా, నష్టాల దృష్ట్యానే ఎయిర్ ఇండియా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

కుసుమంచి మండలం పాలేరు వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దవాకర్ టిఎస్ తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.కొనుగోలు కేంద్రాల్లోని ఏర్పాట్లను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

## 15న జాబ్ మేళా నిర్వహణ ....

- **జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం పోర్ట హోమ్ హెల్త్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 15న(శుక్రవారం)ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేర్ టేకర్ (మేల్,ఫీమేల్) (50) ఉద్యోగాలకు 8వ తరగతి నుండి ఇంటర్ వరకు అర్హత గలవారు, 20 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 16 వేల 500 నుండి 22 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 50 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉన్నాయని, ఆసక్తి అర్హత నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్, ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో, మూడు ఫోటోలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ ఆర్ సెల్ నెంబర్ 9494730461, 7995553684 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు

## డబుల్ ఇంజిన్' అంటే పేపర్ల లీకేజీయేనా?

- **కేంద్రం అసమర్థతకు 'నీట్' కుంభకోణమే నిదర్శనం...**
- **కూసుమంచి మండలం జీళ్లచెరువు క్లస్టర్**
- **ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి గర్జన..**




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13( అక్షరం న్యూస్)

కూసుమంచి : కేంద్రంలోని బీజేపీ సర్కార్ తన అసమర్థతతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి చేయడం కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా? అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

### కేంద్రానిది కళ్లుండి చూడలేని తనం.

నీట్ పరీక్షా పత్రాల లీకేజీపై మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరీక్షకు 42 గంటల ముందే పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వల్ల రోడ్డున పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం ఏమీ ఎరుగనట్లు నాటకమాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### నాడు దొరల పాలనలోనూ...

తెలంగాణలో గత పదేళ్ల 'దొరల పాలన'లో జరిగిన అన్యాయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు అన్ని పేపర్లూ లీక్ అయ్యాయన్నారు. ఆనాటి ప్రభుత్వ మంత్రుల పీఏలే జిరాక్స్ సెంటర్లలో పేపర్లు అమ్మారని ఆరోపించారు. ఆనాడు ఇంటర్ ఫలితాల తారుమారు వల్ల 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే నియామక సంస్థలను ప్రక్షాళన చేసి, పారదర్శకంగా 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.

### ప్రజా దర్బార్‌లో అర్జీల వెల్లువ..

జీళ్ళచెరువు క్లస్టర్ పరిధిలోని 13 గ్రామ పంచాయతీల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, భూ సమస్యలపై వచ్చిన వినతులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. న్యాయమైన ప్రతి సమస్యను 100 శాతం పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## మొక్కజొన్న నిల్వకు అధిక

# సామర్థ్యం గల గోదాలను సిద్ధం చేయండి....

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..**
- **కొనుగోలు కేంద్రాల నుంచి ముమ్మరంగా మొక్కజొన్న తరలింపు చేపట్టాలి..**
- **తగినంత హమాలీలను ఏర్పాటు చేసి నిల్వ ప్రక్రియ వేగవంతం చేయాలి..**
- **ఇతర జిల్లాల గోదాంలలో మొక్కజొన్న నిల్వ ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు..**
- **ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న పంట రవాణా నిల్వల ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా సామర్థ్యం గల గోదాంలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న నిల్వల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన మొక్కజొన్న గోదాములకు తరలింపు రవాణా ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. మిర్చి, పత్తి మార్కెట్ లలో మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి గోదాంకు ముమ్మరంగా తరలింపు చేపట్టాలని తెలిపారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.





హమాలీల సంఖ్యను పెంచి లారీల అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లారీలు వచ్చిన వెంటనే మొక్కజొన్న దించుకునేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ స్టోరేజ్ గోదాములను గుర్తించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.నిల్వ సామర్థ్యాన్ని పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,మొక్కజొన్న నిల్వ, రవాణా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక శోభితం.ప్రతిష్ఠాపన మహోత్సవం..

- **ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
- **ఆలయ అభివృద్ధికి రూ. 50 వేల విరాళం.**
- **రామన్నపేటలో అట్టహాసంగా విగ్రహ ప్రతిష్ఠాపన..**


ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

ఖమ్మం :భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, ధార్మిక కార్యక్రమాలతో లోక కల్యాణం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ 60వ డివిజన్ పరిధిలోని రామన్నపేటలో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి, పోతురాజు, సింహ వాహన, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ. 50,000 విరాళాన్ని అందజేసి మంత్రి తన ఉదారతను చాటుకున్నారు.



### మంత్రికి ఘన స్వాగతం...

ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, గ్రామాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



### శాస్త్రోక్తంగా ప్రతిష్ఠా పర్వం...

మూడు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో ముగిశాయి. ఉదయం 9:24 గంటలకు సుముహూర్తాన వేద మంత్రోచ్ఛారణల మధ్య యంత్రస్థాపన, బింబస్థాపన నిర్వహించారు. పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల ప్రతిష్ఠాపన , నేత్రోన్మీలన, ప్రాణప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

### ముగిసిన ఉత్సవాలు...

మంత్రి పర్యటనతో రామన్నపేటలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రతిష్ఠా కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, రామన్నపేట పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయాలి

- **క్యాబినెట్ నుండి మంత్రి బండి సంజయ్ ను బర్త్ రఫ్ చేయాలి**
- **పట్టణ చౌరస్తాలో ఆందోళన చేపట్టిన గులాబీ నేతలు**
- **బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఉన్మాది బండి సాయి భగీరథ్ ను వెంటనే పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సాయి భగీరథ్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి చెప్పులతో కొట్టారు. అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటం పై షేమ్ షేమ్ అంటూ గీతలు గీశారు. ఈ సందర్భంగా పోలీసులకు పార్టీ శ్రేణులకు మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి బండి సాయి భగీరథ్ చేస్తున్న అకృత్యాలను బండి సంజయ్ తన పదవిని ఉపయోగించుకొని కాపాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా అదే బాలిక కుటుంబం పై హాని ట్రాప్ ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి కి సీఎం రేవంత్ రెడ్డి లొంగిపోయాడని, దీంతో సాయి భగీరథ్ ను సిట్ విచారణ పేరుతో బెయిల్ కు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నారని పేర్కొన్నారు. కేసును తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. భగీరథకు అరెస్టు చేసి రాష్ట్రంలో ఉన్న మహిళలకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పర్స స్వాతి, జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూర్ల వంశీకృష్ణ, బొట్ల పోచం, కృష్ణస్వామి, కొండ సురేష్, పోయిల రవి, ఉదయ్, శైలజ, కుమారి, రజిత, ఇంద్ర, భాగ్యలక్ష్మి సరోజన ధరణి అనసూయ అశ్విని ఉన్నారు



## కాంట్రాక్ట్ కార్మికులకు జీతాల చెల్లింపులో జాప్యం చేయొద్దు: ఏఐటీయూసీ డిమాండ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్ హార్టీ కల్చర్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై రామగుండం ఏరియా ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు యూనియన్ నాయకులు ఎన్ శంకర్ ఆర్ లక్ష్మణ్ బుధవారం ఎన్టీపీసీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.యూనియన్ నాయకుల వివరాల ప్రకారం, పీటీఎస్ హెల్త్ కల్చర్‌లో సుమారు 35 మంది నుండి 50 మంది వరకు కార్మికులు పనిచేస్తుండగా, నిర్మాన్ ఇంటర్నేషనల్ యూపీ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో వారికి ప్రతి నెల జీతాలు ఆలస్యంగా చెల్లిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఏప్రిల్-2026 నెలకు సంబంధించిన వేతనాలు ఇప్పటికీ కార్మికులకు అందలేదని ఆరోపించారు.ఫ్యాక్టరీ యాక్ట్-1948 ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపు కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉండగా, కాంట్రాక్టర్ ఆ నిబంధనలను పాటించడం లేదని యూనియన్ పేర్కొంది. జీతాల ఆలస్యంతో కార్మికులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకపై ప్రతి నెలా నిర్ణీత గడువులోపు కార్మికులకు వేతనాలు చెల్లించేలా ఎన్టీపీసీ యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ వినతిపత్రం ప్రతులను ఏజీఎం (హెచ్ఆర్-హెచ్ఓడీ), ఏజీఎం (టీఏడీ), ఏఎల్‌సీ సెంట్రల్ మరియు నిర్మాన్ ఇంటర్నేషనల్ యూపీ కాంట్రాక్టర్‌కు పంపినట్లు తెలిపారు.

## నీట్-2026 పేపర్ లీక్ దేశ విద్యా వ్యవస్థపై మచ్చ: డా. మార్షల్ దుర్గం నగేష్



జ్యోతి నగర్ ఎన్టీపీసీ, మే 13: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నీట్-2026 పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థను కుదిపేసిందని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది, తెలంగాణలో 73 వేల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు.రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి లీక్ నెట్‌వర్క్ బయటపడిందని, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ప్రశ్నాపత్రాలు చక్కర్లు కొట్టాయని ఆరోపించారు. కోచింగ్ మాఫియా, అవినీతి అధికారులు, రాజకీయ ఆశ్రయంతోనే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.నీట్ పేపర్ లీక్‌పై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సీబీఐతో సమగ్ర విచారణ జరపాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను ప్రక్షాళన చేయాలని లేదా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాతీయ స్థాయి పరీక్షలకు పటిష్ట భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, దేశ యువతకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డా. నగేష్ డిమాండ్ చేశారు.

## ఎన్టీపీసీ ఉనికికే కేంద్ర విధానాలు ప్రమాదం: సీఐటీయూ



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 13: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిన్వెస్ట్మెంట్, ప్రైవేటీకరణ, నాలుగు లేబర్ కోడ్లు వంటి విధానాలు ప్రభుత్వ రంగ సంస్థల ఉనికికే ప్రమాదంగా మారాయని సీఐటీయూ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి అన్నారు. బుధవారం ఎన్టీపీసీ గేట్ నెంబర్-2 వద్ద రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో "కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎన్టీపీసీ ఉనికికే ప్రమాదం" అనే కరపత్రాన్ని ఆవిష్కరించి కార్మికులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీలో ఇప్పటికే 48.9 శాతం ప్రభుత్వ వాటాలను డిజిన్వెస్ట్మెంట్ ద్వారా మార్కెట్ శక్తులకు అప్పగించారని విమర్శించారు. క్యాప్టివ్ కోల్ మైన్స్‌ను ఎండీఓ పేరుతో కాంట్రాక్టులకు అప్పగించడం, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగాల పెంపు, కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడీ పెరుగుతోందన్నారు. తెలంగాణ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పటికీ అలవెన్సులు అమలు కావడం లేదని పేర్కొన్నారు.మే 14న సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని శ్రామిక భవన్‌లో నిర్వహించే "సేవ్ పబ్లిక్ సెక్టార్" జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గీట్ల లక్ష్మారెడ్డి, కుందారపు రాజ్‌కుమార్, కాదాసి మల్లేష్, దండ రాఘవరెడ్డి, హుస్సేన్ రెడ్డి, కృష్ణకుమార్, పరమేష్, భాస్కర్, సారయ్య, శ్రీనివాస్, బత్తుల వెంకటేశం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలపై అక్రమ నిర్మాణాలను

# స్వచ్ఛందంగా తొలగించుకోండి... ఎమ్మెల్యే పిలుపు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాలువలపై అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ కోరారు. వార్డు సందర్శనలో భాగంగా నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి బుధవారం 51 వ డివిజన్ అశోక్ నగర్,లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాలువలపై అక్రమ నిర్మాణాల మూలంగా ప్రవాహ పరిమాణశీ పెరిగినప్పుడు నీళ్లు ఇళ్లలోకి రావడం, నీరు నిలిచి పోయి దుర్ఘశీదశీ వ్యాపించి ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరుగుతుందని అన్నారు. అలాగే వీధిలోకి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ ,ఆటో వచ్చేలా విశాలంగా ఉంచుకోవాలని సూచించారు. ఖాళీ స్థలం కనబడితే చెత్త వేయడం సరికాదని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసిన వారికి భారీ జరిమానాలు విధించాలని అన్నారు. పదేండ్లుగా కాలువల్లో నిలిచిపోయిన సిల్ట్ ను స్పెషల్ డ్రైవ్ ప్రారంభించి తొలగింపు ప్రక్రియ చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నెలా పదిరోజులుగా జరుగుతున్న ఈ పనుల్లో పాలు పంచుకుంటున్న మేయర్,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, అధికారులు,సిబ్బందిని ఆయన అభినందిశీచారు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది బాగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు.లక్ష్మీ నగర్ రోడ్లను విశాలంగా తీర్చిదిద్దే ప్రక్రియ చురుగ్గా సాగుతున్నదని



త్వరలో గణేష్ నగర్ వైపు రోడ్డు నిర్మాణం ప్రారంభం అవుతుందని అన్నారు.సహకరిస్తున్న వ్యాపారులకు కృతజ్ఞతలు తెలిపారు.నగరాన్ని విద్యా, వైద్య, వ్యాపార కేంద్రంగా, అద్భుత నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నశీ లో రామగుండం నగరవాసులందరూ భాగస్వాములు కావాలని అన్నారు. తమ స్వంత ఇంటి లాగా నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ సంధర్బంగా అశోక్ నగర్ లో మురుగు నీటి కాలువలో జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నీళ్లు సాఫీగా ప్రవహించడానికి, ఎప్పటికప్పుడు యంత్రాలతో శుభ్రం చేయడానికి వీలుగా కాలువను కొంచెం వెడల్పు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆకారపు రేఖ మహేష్, నగర పాలక ఎస్ ఇ గురువీర, టి పి ఎస్ నవీన్, డి ఇ ఆఫ్తాబ్, ఎ ఇ మీర్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సారంగపల్లి సర్పంచ్ బచ్చలి రాములు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి వివేక్ వెంకటస్వామి.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 13/ అక్షరం న్యూస్ -:

మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మందమరి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి వారిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు. మందమర్రి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి జీవన్ కుమార్ ఆధ్వర్యంలో సారంగపల్లి గ్రామ సర్పంచ్ బచ్చులి రాములను కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సారంగపెల్లి మాజీ సర్పంచ్ లు కమల మనోహర్, ఆసంపల్లి రాజయ్య, చంద్రకళ, సంతోష్ రావు, తాజుద్దీన్, ముఖిద్, రాయమల్లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ కార్యాలయం ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్ లో తొలిసారిగా ఆశీనులైన డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యకు రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్, ఎం ఎల్ ఏ సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి మహిళను కోటీశ్వరాలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రతి మహిళను కోటీశ్వరురాలు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని 46 వ డివిజన్ ఇందిరా నగర్ లో ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళను మహాలక్ష్మి గా గౌరవిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు.ప్రతి మహిళా తన కాళ్ళ మీద తను నిలబడడానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా సబ్సిడీ రుణాలను ఇస్తూ ప్రోత్సహిస్తున్నదని అన్నారు.స్వశక్తి మహిళలు ముందుకు వస్తే రుణాలు ఇప్పించి సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు మొదలైన స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించడానికి సంపూర్ణ సహకారం అందిస్తుందని అన్నారు. ఆర్ టి సి ఉచిత ప్రయాణం మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెపుతున్నారని అన్నారు. రూ 500 సబ్సిడీ గ్యాస్ కూడా పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నారని అన్నారు. ఎన్నికల్లో వాగ్దానం చేయకున్నా ఎన్నో కొత్త పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్నారని అన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేదకు వెదికి వెదికి మరీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. స్థలం ఉన్న వారు అక్కడే కట్టుకోవచ్చని , లేనివారికి స్థలం ఇచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వశీ అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలను అర్హులు ఉపయోగించుకోవాలని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మేయర్ మహంకాళి స్వామి గత ప్రభుత్వం తరహాలో కాకుండా తమ ప్రభుత్వం నాణ్యమైన, మన్నికైన చీరలను పంపిణీ చేస్తున్నదని గమనించాలని అన్నారు. పేదలు ఎక్కువగా నివసించే ఇందిరా నగర్ ప్రాంతశీలో ఎం ఎల్ ఏ చేతుల మీదుగా మొదటగా చీరల పంపిణీ చేపట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిడం పట్ల డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సంధర్బంగా పలువురికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్ కాలువ లింగస్వామి రాము పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులతో పాటు మెప్మా సిబ్బంది,పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉప్పల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నిక



ఓదెల /పెద్దపల్లి మే 13(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు అల్లెంకి. శేషమూర్తి మరియు యువజన నాయకులు పుల్లూరి పృద్విరాజ్ ఆధ్వర్యంలో కొలనూరు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలు సమస్యలపై దీర్ఘంగా చర్చించి గ్రామ శాఖ నూతన పలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన అధ్యక్షుడిగా ఉప్పల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా యాం సాని. హనుమయ్య ప్రధాన కార్యదర్శిగా ఇల్లందుల శ్రీధర్ కోశాధికారిగా రవి కంటి ప్రభాకర్ కార్యవర్గ సభ్యులుగా గర్రెపల్లి శ్రీనివాస్ ఎం భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుని పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చిన మండల అధ్యక్షుల దృష్టికి మరియు జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేషమూర్తి యువజన నాయకులు పృధ్వీరాజ్ తోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చెత్త పడేసిన షాపు యజమానులకు జరిమానా




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బహిరంగ ప్రదేశాలలో చెత్త పడవేస్తున్న వారికి రామగుండం నగర పాలక సంస్థ జరిమానా విధించింది. బుధవారం రామగుండం నగర పర్యటనకు వెళ్లిన ఎం ఎల్ ఏ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామికి మజీద్ కార్నర్ లో కొన్ని దుకాణాల ముందు చెత్త కుప్పలు దర్శనమివ్వడంతో సదరు నిర్వాహకులకు జరిమానా విధించవల్సిందిగా మునిసిపల్ పారిశుధ్య విభాగం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.దీంతో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, జవాన్ ఎం.తిరుపతి సదరు దుకాణ నిర్వాహకులకు రూ 1000/-చొప్పున జరిమానా విధించారు. పది దుకాణాల నుండి రూ 11,500/-జరిమానాగా వసూలయ్యాయని సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తెలిపారు.

## నేత్రదానం మహా పుణ్యకార్యం..!

- **నేత్రదాత కుటుంబాన్ని అభినందించిన గోలివాడ చంద్రకళ**
- **అపోహలు వీడి.. నేత్రదానంకు ముందుకు రావాలని పిలుపు**
- **ఘనంగా నేత్రదాత పోచమ్మ సంస్మరణ సభ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేత్రదానం మహా పుణ్యకార్యమని, మరణానంతరం కూడా మరో ఇద్దరికి వెలుగునిచ్చే గొప్ప సేవగా నిలుస్తుందని శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ పేర్కొన్నారు. ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన గోసిక పోచమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుతూ కార్నియాలను దానం చేశారు. బుధవారం వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదాత సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ.. తల్లిని కోల్పోయిన బాధలోనూ సమాజహితం కోసం నేత్రదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పోచమ్మ చేసిన సేవలను స్మరించుకున్నారు. అపోహలు వీడి అందరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ తరఫున కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు, ప్రతినిధి రఘురామ్, మాజీ కౌన్సిలర్ కత్తెరమల్ల సుజాతతో పాటు మృతురాలి కుటుంబ సభ్యులు మల్లేష్-లక్ష్మి, శంకరయ్య-లావణ్య, శ్రీనివాస్-అఖిల, రాయనర్సు-ఎల్లయ్య, పెద్దిరాజు-చంద్రయ్య, బుచ్చమ్మ-నారాయణ, మల్లమ్మ-రామచందర్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా పోలీస్ అధికారులు... ధాన్యం రవాణాకు సహకరించాలని లారీ యజమానులకు పెద్దపల్లి డీసీపీ విజ్ఞప్తి



జ్యోతి నగర్ ఎన్ టి పి సి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రైతులు పండించిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాలు మరియు గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందించాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి గోదావరిఖని లారీ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గంగానగర్‌లో ఉన్న లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ౖాూజూ మరియు వ్యవసాయ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం రవాణా సజావుగా జరిగేందుకు తగిన సంఖ్యలో లారీలు మరియు ఇతర వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతుల కష్టానికి తగిన ఫలితం అందేలా అధికారులు, రవాణాదారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ధాన్యం నిల్వలు ఆలస్యం కాకుండా వేగవంతమైన రవాణా సదుపాయం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.లారీ అసోసియేషన్ సభ్యులు కూడా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన వాహనాలను అందించి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు,లారీ యజమానులు మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## మృతురాలి నేత్రదానం.. ఇద్దరికి వెలుగునిచ్చిన కుటుంబం..!



జ్యోతి నగర్ ఎన్టిపిస మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన ఓ కుటుంబం నేత్ర దానానికి ముందుకొచ్చింది. కాలనీకి చెందిన డి.మాధవి(47) అ నా ం ో గ ్ య ం తో మృతిచెందగా, ఆమె నేత్రాలతో మరో ఇద్దరికి చూపు ప్రసాదించే అవకాశం ఉందని రామగుండం లయన్స్ క్లబ్ సభ్యులు కుటుంబ సభ్యులకు వివరించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు బేనిగోపాల్ త్రివేది, అన్నపూర్ణ త్రివేది నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో మృతురాలి భర్త రాజశేఖర్, కుమారుడు అఖిల్, కుమార్తెలు భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి నేత్రదానానికి అంగీకారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యెల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేంద్రకుమార్, సభ్యులు బంక రామస్వామి, రాజేందర్, మల్లికార్జున్, ప్రమోద్‌కుమార్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రవణ్ కుమార్, లింగమూర్తి, వాసు తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులను అభినందించారు.


## పరస శ్రీహరి ఆయన నేత్రాలు సజీవం..!



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

– గోదావరిఖని శివాజీనగర్‌లోని సోదరి నివాసంలో ఉంటున్న పర్శ శ్రీహరి(59) బుధవారం అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శ్రీహరి కొంతకాలంగా తన సోదరి గౌరి ఇంట్లో ఉంటున్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మరో ఇద్దరికి వెలుగునివ్వాలనే సంకల్పంతో సోదరి గౌరి నేత్రదానానికి అంగీకారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో శ్రీహరి నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నేత్రదానానికి ముందుకు వచ్చిన సోదరీమణులు గౌరి, రాజేశ్వరి, మేనకోడళ్లు హిమబిందు, రాజసుధ, మేనల్లుడు రామరాజును సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తొట్ల తిరుపతి యాదవ్



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 13 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సీఆర్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మార్త వెంకటలక్ష్మి -- సతీష్ కార్ల పుత్రిక మార్త అలేఖ్య, బాలరాజు దంపతుల వివాహ వేడుకల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ డైరెక్టర్ నరెడ్ల శ్రీనివాసరావు, చింత మహేందర్, చింతం కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

- **సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**



రామగిరి( పెద్దపెల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు అధ్యక్షతన సమావేశం జరగగా, పలు తీర్మానాలు చేశారు. ముఖ్యంగా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా పూర్తి చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు. లైటింగ్ విషయంలో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సమాచార అందిస్తే చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కలవేన రవి, కండే లక్ష్మి గట్టయ్య, ఖండే. సాహితి పోషం, పున్నం. మణితేజ పాల్గొన్నారు.

## నేటి నుంచి బడిబాట



మహబూబాబాద్ జిల్లా/ గంగారం /మే 14

(అక్షరం న్యూస్ )తెలంగాణ/ రాష్ట్రవ్యాప్తం గా గురువారం మే14 నుంచి జూన్ 19 వరకూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ ఏ రోజున ఎవరేం చేయాలనే మార్గదర్శకాలను విడుదల చేసింది ఈ నెల 14న స్వయం సహాయక బృందాలతో పేరెం ట్స్, టీచర్స్ సమావేశం (పిటిఎం) నిర్వహించాలని, ఈ నెల 21న అంగన్వాడీ టీచర్లు, మ దర్స్ కమిటీలతో, ఈ నెల 28న యువత, నా యకులతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో స మన్వయం చేసుకుని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐదేళ్లు పైబడిన పిల్లలను గుర్తించిసమీప ప్రభు త్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేర్పించ డం, బడి ఈడు పిల్లలు, బాలలు, బాలకార్మికు లు, బడి బయటి పిల్లలను గుర్తించి స్కూళ్లలో చేర్పిస్తారు. బడిబాటలో తల్లిదండ్రులు, స్వ చ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి పిల్లలను పాఠశాలల్లో చేర్పించనున్నారు. ప్రాథమిక పా ఠశాలల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్ల తో మాట్లాడి, పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతు లు కల్పించడంతో పాటు ఇంగ్లీష్ మీడియం బో ధన అందిస్తుండడంతో ప్రవేశాలు పెంచేలా పా ఠశాల విద్యాశాఖ కార్యాచరణ రూపొందించింది.

## ఆది జాంబవ సంఘం మజ్జిగ పంపిణీ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 13/ అక్షరం న్యూస్ –:
ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆది జాంబవ సంఘం అధ్యక్షుడు కంబాల రాజనర్సు, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు మాట్లాడుతూ సింగరేణి రిటైర్డ్ కార్మికుడు నాయిని శంకర్ సహకారంతో ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. దాతల సహకారంతో ఈకార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం గౌరవ అధ్యక్షుడు తుంగపిండి శంకర్, ఆసంపల్లి కొమురయ్య, దాసరి ఎల్లారం, ఉప్పులేటి నరేష్, మేడారం రాజన్న, ఆరెంద కరుణాకర్, తుంగపిండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండల పాఠశాలల అభివృద్ధి వర్క్‌షాప్‌కు హాజరైన కామారం గ్రామ సర్పంచ్‌కు సన్మానం

- మనబడి- మన బాధ్యత




మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే13 (అక్షరం న్యూస్ )
తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు గంగారం మండల పరిధిలోని ప్రభుత్వ పా ం శా ల ల అభివృద్ధి మరియు విద్యా ప్రమాణాల మెరుగుదలపై బుధవారం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి గంగారం మండలంలోని పలువురు సర్పంచులు, ఉపాధ్యాయులు మరియు మండల అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కామారం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఈక. పార్వతమ్మ గారిని మండల విద్యాశాఖాధికారి శ్రీమతి ఎ. రమాదేవి గారు, మండల రెవెన్యూ అధికారి బి. బాలకిషన్ మరియు ఇతర మండల అధికారులు ఘనంగా సన్మానించార ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి విద్యే పునాది అని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దడంలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్యా విస్తరణ, విద్యార్థుల హాజరు మరియు విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేకంగా చర్చించినట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## దివ్యాంగురాలికి ట్రై సైకిల్ అందజేత..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 వైరా ( అక్షరం న్యూస్ )
వైరా పట్టణంలోని సేవా కార్యక్రమాల్లో భాగంగా లయన్స్ క్లబ్ వైరా మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి ఆధ్వర్యంలో నారపనేనిపల్లి గ్రామానికి చెందిన ఓ వికలాంగురాలికి ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వికలాంగుల జీవితాల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి అవసరమైన వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ట్రై సైకిల్ అందుకున్న వికలాంగురాలు మరియు ఆమె కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులకు, డాక్టర్ కాపా మురళి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలోస్థానికప్రజాప్రతినిధులు, 20 వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, లయన్స్ క్లబ్ సభ్యులు, లగడపాటి ప్రభాకర్ రావు గోపిగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కలల సహకారమే ప్రభుత్వలక్ష్యం

- సొంతింటికల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వం విప్

ఓదెల/పెద్దపల్లి మే 13(అక్షరం న్యూస్)
ఇందిరమ్మ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం లబ్ధిదారుల కళ్ళల్లో వెల్లువిస్తున్నా ఆనందం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు ఇందిరమ్మ కళ సహకారమే ప్రభుత్వ ధ్యేయం నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని. ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా గుండ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూఇందిరమ్మ కలల సహకారమే ప్రజా పాలన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో నిర్మించుకున్న లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం చూడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇల్లు లేని అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. ప్రజా పాలన భుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని లబ్దిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తే గ్రామాల్లో అర్హులైన వారికి విడతల వారీగా ఇండ్లు వ ం ం జూ ం ం చేస్తాననిఅన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పల్లెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అధికారులు ఇండ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదేవిధంగా. అదే గ్రామంలో 20 లక్షలతో గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో. మండల పార్టీ నాయకులు సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ గుండ్లపల్లి సర్పంచ్ పుప్పాల స్వప్న శంకర్ కనగర్తి సర్పంచ్ సొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ నాయకులు ఆకుల మహేందర్ చొప్పరి రాజయ్య ముదిరాజ్ తోపాటు వివిధ గ్రామాల నాయకులు ఉప సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.0





## ఓదెల మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడమే

# తమ లక్ష్యం 45 రోజుల్లో కొత్త హంగులు ప్రభుత్వ విప్

ఓదెల /పెద్దపల్లి మే 13(అక్షరం న్యూస్)
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఆలయానికి మంచి రోజులు వచ్చాయని ఆలయ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని 45 రోజుల్లో కొత్త హంగులతో ఆలయం సుందరీకరణశీగా తీర్చి దిద్దామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఓదెల మల్లన్న. ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఆలయానికి వచ్చిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఆలయ అధికారులు మరియు పాలకమండలి సభ్యులు పూల బొకే అందించి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించి స్వామివారి కి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదంలో అందించారు అనంతరం అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రమైన శ్రీ ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఆలయానికి మంచి రోజులు వచ్చాయని దశాల వారీగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి వైపుకు తీసుకు వెళ్తున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని విధాల సౌకర్యాలు సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు అంతకుముందు 35 లక్షలతో డబల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఆలయానికి 4 దిక్కుల రోడ్ల నిర్మాణం చేస్తున్నామని అదేవిధంగా డిఎంఎఫ్టీ నిధులనుండి కోటి రూపాయలతో ఆలయం చుట్టూ సిసి నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందని 15 లక్షలతో సామూహిక మరుగుదొడ్లు నిర్మించడం జరుగుతుందని 20 లక్షలతో ఆలయానికి చుట్టూ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అనేక మౌలిక వసతులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని అన్నారుఅదేవిధంగా చుట్టుపక్కల ఉన్న రైతులు ఎటు 500 మీటర్ల దూరంలో భూములు అమ్మిన కొన్న వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు తప్పకుండా సహకరించాలని దీనిపై ఎవరు ఎలాంటి క్రయవిక్రయాలు చేసిన వారిపై చర్యలు ఉంటాయని అన్నారు ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మరియు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య నాయకులు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి రెడ్డి రజనీకాంత్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు జంగ కొమురయ్య బొంగోని శ్రీనివాస్‌కోదాటి మనోహర్రావు. జిలక రమేష్. కట్కూరి సమ్మిరెడ్డి. కొండ శ్రీనివాస్. తాళ్లపల్లి శ్రీనివాస్. ఇరవేణి రవికుమార్ ముదిరాజ్. ఉప్పుల శ్రావణ్ కుమార్. గంట రమేష్. శ్యామల యామని. ఆలయ ఈవో ఈ సదయ్య నాయకులు. సర్పంచులు గంగిశెట్టి ప్రభాకర్.. గుగులోతు నిమ్మ. నంగిల్ల నరసింహారెడ్డి. చిట్ల రామ్ ముదిరాజ్ కంకణాల భాస్కర్ రెడ్డి సొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్. ముప్పాల శంకర్ నాయకులు. చింతం కుమారస్వామి. నాగపురి రవి. పచ్చిమట్ల శ్రీనివాస్. బైడి రవి గౌడ్. తీర్థాల వీరన్న తోపాటు వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 10 నుంచి జాబ్ ట్రైనింగ్ తరగతులు ప్రారంభం

- కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే13/ అక్షరం న్యూస్
నైపుణ్యాభివృద్ధి, భాషా శిక్షణ మరియు వృత్తిపరమైన శిక్షణ ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. జర్మనీలో ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు జూన్ 10 నుంచి ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. బుధవారం మంచిర్యాల జిల్లా మందమర్రిలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన జర్మనీ జాబ్ ట్రైనింగ్ క్యాంప్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టామ్‌కామ్‌కు అవసరమైన మౌలిక వసతులు, శిక్షకులు మరియు తగిన బడ్జెట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విదేశీ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న యువతతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఐటీఐ, ఏటీసీ మరియు అప్రెంటిస్‌షిప్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. జర్మనీ మాత్రమే కాకుండా ఇజ్రాయెల్, గ్రీస్, జపాన్ వంటి దేశాల్లో కూడా నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇటీవల తెలంగాణకు చెందిన యువతలో ఒక బృందం ఇజ్రాయెల్‌లో నిర్మాణ రంగానికి సంబంధించిన ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించింది. వారికి త్వరలోనే ఆకర్షణీయమైన వేతనాలతో అక్కడ ఉద్యోగాలు కల్పించబడతాయి" అని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో టామ్‌కామ్‌కు సమృద్ధిగా నిధులు కేటాయించారని, దీంతో సంస్థ పెద్ద ఎత్తున శిక్షణ మరియు నియామక కార్యక్రమాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. తన జర్మనీ పర్యటన సందర్భంగా అక్కడ ఉద్యోగాల్లో ఉన్న తెలంగాణ యువతను కలుసుకుని వారి పని పరిస్థితులు, అనుభవాలు మరియు ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నానని డా. వివేక్ వెంకటస్వామి చెప్పారు. మేసన్రీ, ఫార్మసీ, హాస్పిటాలిటీతో పాటు పలు సాంకేతిక రంగాల్లో ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉందన్నారు. విదేశీ ఉద్యోగాల కోసం ప్రైవేట్ ఏజెన్సీల కంటే టామ్‌కామ్‌ను ఆశ్రయించాలని విద్యావంతులైన యువతకు మంత్రి సూచించారు. ఉద్యోగ అవకాశాలు నిర్ధారించిన తర్వాత మాత్రమే టామ్‌కామ్ అభ్యర్థులను విదేశాలకు పంపుతుందని ఆయన స్పష్టం చేశారు. జర్మన్ భాషపై పట్టు సాధిస్తే జర్మనీలో ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడతాయని, అందుకోసం టామ్‌కామ్ ప్రత్యేక జర్మన్ భాషా శిక్షణను కూడా అందిస్తున్నదని తెలిపారు. ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ, పీజీ వరకు విద్యార్హతలు కలిగిన యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరియాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అనిల్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణకు పై కేంద్రం వివక్ష చూపుతోంది. ఎంపీ వంశీకృష్ణ



పెద్దపల్లి మే (అక్షరం న్యూస్)13
కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష సూపుతోందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు ఈ సందర్భంగా పెద్దపల్లి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూస్తుందని

బీహార్,యుపికి అత్యధిక నిధులు ఇస్తుంటే తెలంగాణకు రావాల్సిన నిధుల్లో కోత పెడుతున్నారు. అత్యధిక టాక్సీలు మన తెలంగాణ నుంచే కేంద్ర ప్రభుత్వానికి వెళుతుంటే రాష్ట్రానికి మాత్రం ఇస్తున్న నిధుల్లో అన్యాయం జరుగుతుంది. లిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి వ్యతిరేకించాం. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ ఆంధ్రకు తరలించారు.మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో రేపిస్టులకు విడుదలైన ఖైదీలకు టికెట్లు ఇచ్చి బిజెపి ప్రభుత్వం గెలిపించుకుంది. రామగుండం యూరియా ఉత్పత్తిలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. యూరియా కొరత సృష్టిస్తున్నారు.ంచిర్యాల జిల్లాకు సంబంధించిన దాన్యం కొనుగోలులో పెద్దపల్లి కలెక్టర్ వివక్ష చూపిస్తున్నారు.

అత్యధికంగా దళితుల రైతులు ఉన్నారని చిన్న చూపా?
రైతులకు ద్రోహం చేస్తున్నారు.ఎద్దపల్లి పార్లమెంటు ప్రజల కోసం బరాబర్ ప్రశ్నిస్తా... అధికారంలో ఉన్న లేకున్నా ఎంతకైనా సిద్ధమే)

అధికారులు,రాజకీయాలు చేయొద్దు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి.పనిచేయని అధికారుల అంతు చూస్తా.పెద్దపల్లి జిల్లాకు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గోదాంలు ఉన్న 2.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే దింపుకున్నారు. మిగతా మంచిర్యాల నిర్మల్ జిల్లాలకు కేటాయించిన దాన్యం తీసుకోవడంలో పెద్దపల్లి కలెక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైతుల గోసా మీకు పట్టదా... రైతులను చంపాలని చూస్తున్నారా? అందుకే రైతుల పక్షాన ప్రశ్నిద్దామని నేను ఇక్కడికి రావడం జరిగింది.అమెరికా నుంచే భారత్ నడుస్తుంది.వాషింగ్టన్ డీసీ నుంచి ఆదేశాలు వస్తేనే మోడీ పని చేస్తున్నారు.ట్రంప్ చెప్తేనే మోదీ కూర్చోమంటే కూర్చుంటున్నాడు లెమన్నలేస్తున్నాడు అన్నట్లుగా ఉంది.బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ విషయంలో ట్విట్టర్ టిల్లు కేటీఆర్ లేనిపోని రాజకీయాలు చేస్తున్నాడు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కేటీఆర్ హీరోయిన్స్ తో గడిపి ఎంజాయ్ చేశాడు. హీరోయిన్ల కాపురాలు కూల్చాడు. బండి భగీరథ్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది.

## ప్రజా పాలనబిప్రగతి ప్రణాళికలో విద్యకు ప్రాధాన్యత

**ఆర్డిఓ: ఆర్ ప్రభాకర్**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 13/అక్షరం న్యూస్: ప్రజాపాలనబిప్రగతి ప్రణాళికలో భా గంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యా చరణలో విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రా ధాన్యత ఇస్తుందని ఎల్లారెడ్డి ఆర్డిఓ ఆర్. ప్రభాకర్ అన్నారు.పాఠశాల అభివృద్ధిలో స మాజ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయ డం అనే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ వి విధ గ్రామాల సర్పంచులతో పాటు పుర పాలక సభ్యులకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల విద్యాధికారి ఎల్ రాజులు అధ్యక్ష తన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చే శారు.ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ఆర్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇ స్తుందని తెలిపారు. పాఠశాల పర్యవేక్షణ లో ప్రజాప్రతినిధులు చురుకుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ ప ర్సన్ రజిత వెంకటరామిరెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ దశరథం, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ ,ఎంపీడీవో తాహెరాబేగం,మునిసిప ల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నియోజక వర్గానికి చెందిన ఆయా గ్రామాల సర్పంచు లు, ఆయా మండలాలకు చెందిన విద్యాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి






కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 13/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కోఆప్షన్ స భ్యుల నియామకం జరిగింది. బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో జరి గిన కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్ పర్సన్ మత్త మాల భాగ్యవతి, ఆర్డీవో ఆర్. ప్రభాకర్ స మక్షంలో మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్ ఎ న్నిక నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యులుగా జనరల్ కేటగిరీ విభాగంలో పప్పు వెంకటే శం,చిట్టిమల అరుణ, మైనారిటీ కేటగిరీలో మొహమ్మద్ అబ్దుల్ వహీద్, షాదాబ్ వసీం లను నియమించారు. ఎన్నికైన సభ్యులను మునిసిపల్ మేనేజర్ వాసంతి ప్రమాణ స్వీ కారంచేయించారు.ఈకార్యక్రమంలో ముని సిపల్ కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన -- ఎంపీ గడ్డం వంశీకృష్ణలి



పెద్దపల్లి అక్షరం న్యూస్ 13
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించి అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం తూకం విధానం, కొనుగోలు ప్రక్రియ, నిల్వ సౌకర్యాలపై రైతులు వ్యక్తం చేసిన ఇబ్బందులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారితో మాట్లాడిన ఎంపీ, రైతుల సమస్యలను పట్టించుకోకపోవడంపై నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందో ఆరా తీశారు. మార్కెట్ యార్డులో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, పారదర్శక తూకం విధానం మరియు వేగవంతమైన కొనుగోలు ప్రక్రియ అమలు చేయాలని సూచించారు.రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు న్యాయం జరగడం తన ప్రాధాన్యత అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు

## తల్లాడ వాలీబాల్ జట్టుకు పలు సూచనలు చేసిన గోవిందరెడ్డి

**కార్యక్రమంలో పాల్గొన్న వాలీబాల్ డిస్టిక్ కోచ్ నాగరాజు...**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)
తల్లాడ వాలీబాల్ జట్టుకు వాలీబాల్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ బుధవారం పలు సూచనలు చేశారు. ఆటలో ప్రదర్శించవలసిన నైపుణ్యతను, మెలకువలను అందుకు పాటించవలసిన విషయాలను క్షుణ్ణంగా విశదీకరించారు.తల్లాడ వాలీబాల్ జట్టులో నా అబ్జర్వేషన్లో మంచి ప్రతిభ పాటవాలు ఉన్నట్లు గమనించానని,మీరూ ఇదే స్ఫూర్తితో,డెడికేషన్ తో ఆటను ప్రదర్శించి మరింత ఉన్నతంగా భవిష్యత్తులో నిలుస్తారని.ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో తల్లాడ వాలీబాల్ క్లబ్బుకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా తల్లాడ వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ,క్లబ్ సభ్యులు వారిని అభినందించి బోకే అందించి,శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జట్టు సభ్యుల అందరి ప్రోత్సాహం ఉందని మా జట్టు ప్రతి విషయాన్ని వాలీబాల్ కు సంబంధించిన ప్రతి విషయాన్ని కలిసికట్టుగా పంచుకొని క్లబ్ ఉన్నతిని మరింత పెంచేందుకు సహకరిస్తారని.ఈ సందర్భంగా ఆయన జట్టు సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ప్లేయర్ గోపాల్ రెడ్డి, తల్లాడ వాలీబాల్ జట్టు అధ్యక్షులు ధరావత్ కృష్ణ, తల్లాడ వాలీబాల్ వ్యవస్థాపకలు జివిఆర్,సీనియర్ ప్లేయర్ చల్లా వెంకట్,పెరికె శ్రీను,షేక్ మెహరాజ్,తోట సంపత్,సురేష్,మనోజ్, అక్షయ్,అరుణ్,రవితేజ, యాసీన్ పాషా,దాదా, నాగ,హరిదీప్,కార్తీక్,చిన్న కోటారెడ్డి,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడి సమాజాన్ని భవిష్యత్ తరాలను తయారు చేస్తుంది



**●స్టేషన్ ఘనపూర్ విద్యారంగంలో ఆదర్శంగా నిలవాలి**

**●వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 13 : బడి సమాజాన్ని.. భవిష్యత్ తరాలను తయారు చేస్తుందని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య అన్నారు,

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లు విద్యా అవగాహన సదస్సుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం సమాజం చేతుల్లోనే ఉందని, ప్రజాప్రతినిధులు గుడిని ఎంత శ్రద్ధగా చూసుకుంటారో బడిని కూడా అంతే బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిలో ప్రస్తుతం సర్పంచులు, కౌన్సిలర్లు కూడా ఉన్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ బడులు మట్టిలో మాణిక్యాలను తీర్చిదిద్దుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచే స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కూడా వస్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 550కు పైగా మార్కులు సాధించిన 120 మంది విద్యార్థులను సన్మానించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, ముఖ్యంగా పేద విద్యార్థులను గుర్తించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సర్పంచులు, కౌన్సిలర్లు ముందుండాలని కోరారు. పాఠశాలలకు అవసరమైన వసతులు కల్పించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ బడులపై తల్లిదండ్రుల్లో మరింత నమ్మకం పెంచి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు.

విద్యార్థుల విద్యా ప్రగతిపై నిరంతర మానిటరింగ్ నిర్వహించాలని తెలిపారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా విద్యనే చీకటి నుంచి వెలుగులోకి తీసుకువెళ్తుందని తెలిపారు. బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని, మహిళల విద్యపైనే దేశ ప్రగతి ఆధారపడి ఉంటుందని చెప్పారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, నియోజకవర్గ ఎంఈఓ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ లో మంత్రి సీతక్క పర్యటన

మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ మే14(అక్షరం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి మండలాలు గంగారంకొత్తగూడ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం రైతు వేదిక నందు మండలంలోని 65 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ఓ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క మండలంలోని 24 గ్రామపంచాయతీల సర్పంచులతో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు రామన్నగూడెంలో భూక్య రోజా వెంకట్ దంపతులకు చెందిన కూతురు జశ్విత కర్ణ వేదన మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి సీతక్క రామన్న గూడెం లో అర్వపల్లి పద్మ వీరన్న గారి గృహప్రవేశం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చిన వేళ నేడు ఇందిరమ్మ ఇల్లు "నూతన గృహప్రవేశం" ప్రారంభోత్సవం చేసి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క జాటోత్ సౌందర్య రాజు ఇటీవల వివాహం కాగా నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క రామన్నగూడెం ఈసం సురేందర్రావు వారి మాతృమూర్తి సరోజన గారు అనారోగ్యంతో కాలం చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని వ్యక్తం తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 13 : మహిళలు ఇందిరా మహిళా శక్తి పథకంను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఐకేపీ సీసీ రీనావతి అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా క్రాంతి గ్రామైఖ్య సంఘం సభ్యురాలు ద్యావర కొమురమ్మ. రుద్రమదేవి ఎంపిఎస్ వారి సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎంటర్ప్రైజెస్ షాపును ఐకేపి సీసీ రీనావతి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వివోఏ మినుముల పద్మావతి, రజిత, యాదలక్ష్మి, జానకి, పద్మ, అఖిల, లక్ష్మి, బాలమణి, రమ, సోమరాధ, నజీయాబేగం, యాకమ్మ, రమ్య, అహల్య, యాదమ్మ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలులో అలసత్వం చేస్తే సహించేది లేదు

మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి :మే14, అక్షరం న్యూస్

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బుధవారంచిగురుమామిడి మండలం నవాబుపేట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు సిబ్బంది అలసత్వం చేస్తే సహించేది లేదన్నారు.గన్ని బ్యాగ్స్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన మిల్లులకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసుకుంటూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు.అనంతరం గ్రామంలోని పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశాలను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రభుత్వం మాట నిలుపుకొని ఇల్లు లేని పేదలకు ఇండ్ల మంజూరు చేస్తుందన్నారు.మొదటి దశ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు.జూన్ నెల నుండి రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభం కాబోతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తొందరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు.స్థానిక నాయకత్వం కూడా వారికి సహకరించాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు ఎదురు చూసినా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని,నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో పేదలకు ప్రతి ఏడాది 3500 ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.పేద ప్రజలు ఆర్థిక వెసులుబాటు కల్పించుకొని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూళ్ళ రజిత రాజు,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షుడు,గీకు రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,జిల్లా నాయకులు,వార్డు మెంబర్లు,రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి..
- సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి..
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి..
- పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి కోనుగోలు ప్రక్రియ, కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌళిక వసతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని, టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నారా, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అన్నారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతుల ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని అన్నారు. త్రాగు నీరు, వేసవి కాలం దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ ఇన్చార్జ్ మేనేజర్ సునీల్ రెడ్డి, డిఆర్డీవో శ్రీరాం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తి లో సినిమా ముహూర్తం షాట్



- క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎస్సై పృధ్విధర్ గౌడ్

కరీంనగర్ చిగురుమామిడి మే 14 అక్షరం న్యూస్

వెలుగు క్రియేషన్ వారిబ్యానర్లో నిర్మించనున్న సినిమాకు చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణంలో ముహూర్తపు షాట్ను ముఖ్య అతిథిగాఎస్సై పృధ్విధర్ గౌడ్ హాజరై క్లాప్ కొట్టి బుధవారం ప్రారంభించారు. అంతకుముందు ఎల్లమ్మ తల్లికి సినిమా డైరెక్టర్ రిషి, నిర్మాతలు,హీరో భరత్, కార్యనిర్వాహకుడు ఆకుల వెంకటేష్ , ప్రత్యేక పూజలు నిర్వహించారు.సినిమా డైరెక్టర్ రిషి మాట్లాడుతూ.... ఇందుర్తి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణంలో సినిమా ముహూర్తం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సినిమా దైవభక్తి, మరియు వ్యవసాయ భూములకు సంబంధించిన సినిమాని, ఇ సినిమాని ఇందుర్తి గ్రామ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తామని, బలగం సినిమా తరహాలోనే ఉంటుందని, ప్రేక్షకులకు ఎంతగానో ఈ సినిమా నచ్చుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్, వార్డ్ సభ్యులు కిరణ్, గట్టు లక్ష్మి ఎల్లయ్య,గౌడ సంఘం అధ్యక్షులు గట్టు మొగిలి, ఆకుల శ్రీనివాస్, చిత్ర నటీనటులు, కలర్ సత్తయ్య గౌడ్, రేవల్లి శంకర్, శీను, ఇందుర్తి గౌడ సంఘం నాయకులు గట్టు రమేష్, లచ్చయ్య, సత్తన్న, అభినయ్, సాత్విక్, దుంబాల కిరణ్, గట్టు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతం మనందరి బాధ్యత

- ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ,వికాసం
- ప్రభుత్వ బడిలో పిల్లల నమోదు పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి
- నియోజకవర్గస్థాయి సర్పంచులకు మున్సిపల్ కౌన్సిలర్లకు విద్యా వారోత్సవాలు-అవగాహన కార్యక్రమం



సూర్యాపేట/కోదాడ మే 13(అక్షరం న్యూస్ ):

ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి వికాసం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్ పేర్కొన్నారు. ప్రభుత్వ బడులలో పిల్లల నమోదు పెంచడానికి, విద్యాభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, మే 11 నుండి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు కోదాడ పట్టణంలో సిసి రెడ్డి విద్యా నిలయంలో ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు.ప్రభుత్వ బడుల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం, పర్యవేక్షణ జరగాలని సూర్యాపేట జిల్లా విద్యాధికారి కె.అశోక్ గారు కోరారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందరికీ సమాన విద్యాలభిస్తుందని, 2026 పదవ తరగతి పరీక్షల ఫలితాలలో సూర్యాపేట జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. అందరి సమిష్టి రానున్న విద్యా సంవత్సరంలో మొదటి మూడు స్థానాలలో ఉండేందుకు ప్రణాళికబద్ధంగా కృషి జరుగుతుందని తెలిపారు. 2026- 27 విద్యా సంవత్సరంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాభివృద్ధికి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మధ్యాహ్న భోజనంతోపాటు రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో ఉదయం పూట అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ కిట్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, స్కూలు డ్రెస్సు సకాలంలో అందించడం ద్వారా తోడ్పాటునందిస్తుందని తెలిపినారు. సూర్యాపేట జిల్లా ఎం పి ఓ రాంబాబు గారు, డి ఎల్ పి ఓ పార్థసారథి గారు మాట్లాడుతూ, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రభుత్వ బడి విద్యా పథకాలను ప్రతినెల సందర్శించి పరిశీలించాలని, పిల్లల నమోదు, హాజరు శాతం పెరుగుదలకు, బడి ఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు డ్రాప్స్ రేటు తగ్గేటట్లు, స్థానిక విద్యావేత్తలు పాఠశాల పూర్వ విద్యార్థుల దాతల సహాయ సహకారాలను తీసుకుని పాఠశాల మౌలిక వసతుల కల్పనలో, సాంకేతిక విద్య ప్రభుత్వ బడుల సర్వాంగ సుందరంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దటంలో మనందరి బాధ్యతగా భాగస్వామ్యం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను, ప్రైవేటు విద్యా ప్రభుత్వ విద్య మధ్య వ్యత్యాసాలను గ్రామస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో ప్రతినెల జరిగే ఎస్ఎంసి, పిటిఏ సమావేశాలలో గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని ఉపాధ్యాయులతో సత్సంబంధాలు సూచనలు సలహాలతో ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపదాలు ఆకట్టుకున్నాయి.విద్యా వారోత్సవాలు అవగాహన శిక్షణ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అధ్యక్షత వహించగా, అనంతగిరి ,చిలుకూరు, మునగాల ,నడిగూడెం, మోతే, మండలాల ఎంఈఓ లు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గోపాల్ రావు, డి ఆర్ పి వి. రమేషు మాట్లాడినారు. కోదాడ నియోజకవర్గస్థాయి వివిధ మండలాల ఏం ఆర్ సి సిబ్బంది, ఉపాధ్యాయులు ఎస్. కె ఖాజామీయా, బడుగుల సైదులు , పద్మ, విజయ కోదాడ నియోజకవర్గం గ్రామ సర్పంచులు, కోదాడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలి



సూర్యాపేట మే 13(అక్షరం న్యూస్ ):

ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అభివృద్ధి నూతన కమిటీ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. పదవులను న్యాయబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన కమిటీ సభ్యులకు పటేల్ రమేష్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గట్టు శ్రీనివాస్, దండ అరవింద్ రెడ్డి, ధరవత్ ధర్మ నాయక్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దేవరశెట్టి రవిశంకర్, అప్పల చార్యులు, పోతుగంటి వెంకటేశ్వర్లు, నకిరేకంటి భరత్ కుమార్, మనసాని నాగేశ్వరరావు, భారతి, చీదెళ్ల పర్వతాలు, చల్ల పాండయ్య, భువనగిరి వెంకన్న, మర్ల కరుణాకర్ రెడ్డి, లక్ష్మీకాంతు, పిల్లల భవాని, గుండె కృష్ణ, తెడ్ల పల్లవి, తదితరులు పాల్గొన్నార

# ఇట్లా అయితే ఎట్లా గమ్యం చేరేది వాహనదారుల ఇక్కట్లు అంతింత కాదయా



ఓదెల/పెద్దపల్లి మే 13(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లి రైల్వే గేట్ వద్ద రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. రైల్వే గేట్ మూసివేసిన ప్రతిసారి వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఒకేసారి గుమికూడటంతో రహదారి పూర్తిగా రద్దీగా మారుతోంది. గేట్ తెరవగానే ఒక్కసారిగా వాహనాలు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడం వల్ల ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది.ఆర్టీసీ బస్సులు, కార్లు, బైకులు ఒకదానికొకటి ఎదురెదురుగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ద్విచక్ర వాహనదారులు గేట్ పూర్తిగా తెరవకముందే ప్రమాదకరంగా దాటేందుకు ప్రయత్నించడం ఆందోళన కలిగిస్తోంది. రైల్వే ట్రాక్ పక్కనే వాహనాలు నిలిపివేయడం, ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రైల్వే గేట్ ద్వారా ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి ప్రాంతాలకు వెళ్లే వాహనాలు అధికంగా రాకపోకలు సాగిస్తుంటాయి. గేట్ ఎక్కువసేపు మూసివేయబడటం వల్ల ఉద్యోగులు, అత్యవసర సేవలకు వెళ్లేవారు ఆలస్యానికి గురవుతున్నారు. అంబులెన్స్లు కూడా ట్రాఫిక్లో చిక్కుకునే పరిస్థితి నెలకొంటోందని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, గేట్ వద్ద సిబ్బందిని నియమించాలని, భవిష్యత్తులో ఆర్వోబీ లేదా అండర్పాస్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# విచ్చలవిడిగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 13: రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి పాటిస్తూ విచ్చలవిడి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త యం.యాకాద్రి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటు వ్యవసాయ శాఖ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతల అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు యం.యాకాద్రి, ఆర్.ఉమా రెడ్డి, శ్రీనివాస్, ఆర్.శ్రవన్ పాల్గొని మాట్లాడారు. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, కొన్ని పంటలకే పరిమితం కాకుండా పంట మార్పిడి పాటించాలని, పప్పు దినుసులు, నూనె గింజల పంట సాగును విస్తరించాల్సిన అవశ్యకత గురించి వివరించారు. సేంద్రియ పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జీ ఏడిఎ చంద్రిన్, మండల వ్యవసాయాధికారి కరుణాకర్, మండల వయవసాయ విస్తరణాధికారులు కర్ణ ణాకర్, కల్పన, ఆన్ఇఎల్ సభ్యుడు మంతపురి యాదగిరి, మండల ఉద్యనాధికారి సంతోషిణి తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ పన్నెండు ఫలితాలలో న్యూ ఏరా

● వారి న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రభంజనం..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 వైరా (అక్షరం న్యూస్)

సెంట్రల్ బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్

న్యూ ఢిల్లీ వారు మే 13న ప్రకటించిన పన్నెండు ఫలితాలలో న్యూ లిటిల్ ఫ్లవర్ వైరా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపర్చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు గారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. 12వ తరగతి ఫలితాలలో మొత్తం 159 మంది విద్యార్థులు హాజరు కాగ 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. గందమల స్వేచ్ఛ 446 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, కట్ట ఈశ్వర్ 427, చావా సాయి క్రిష్ణ 423, పి. తేజ్ చరణ్ 422, టి. నికేతా భాయి 419, జె. కీర్తన 410 మరియు దీఅూజ నందు యు. అక్షర సిరి 414, పి. తేజ హర్షిత 410, ఏ. పావని 407, జి. టెర్సి హెలెనా 406 మార్కులు పొంది, ఉన్నత స్థాయి ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు మాట్లాడుతూ 12వ తరగతి మొదటి బ్యాచ్ లోని విద్యార్థులు క్రమశిక్షణగా కష్టపడి జాతీయ స్థాయిలో. అద్భుత ప్రతిభ కనపరచి మన కాలేజీ కి మంచి గుర్తింపును తీసుకొచ్చారు అని మాట్లాడారు. అదే విధంగా పది ఫలితాలలో కనీవిని ఎరుగని రీతిలో ఫలితాలను సాధించటం జరిగింది. ఈ క్రమంలో విద్యార్థులు పట్టుదలగా అకుంటితమైన దీక్షతో అత్యధికమైన మార్కులను సాధించి మన పాఠశాలను రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలుపటం జరిగింది. ఇటువంటి ఫలితాల కోసం న్యూ లిటిల్ ఫ్లవర్ నిరంతరం కృషి చేస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. పి. భుమేష్ రావు , డైరెక్టర్స్ డా.కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకార్ మరియు స్కూల్ ప్రిన్సిపల్ భువన ప్రసాద్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విధ్యార్థులు పాల్గోన్నారు.

# నిరంతరం ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా అచ్యుతాపురం దిబ్బగూడెం గ్రామాలలో జరిగిన శ్రీ సీతలా పరమేశ్వరి (బొడ్రాయి) అభయ ఆంజనేయ స్వామి ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలతో ఆప్యాయంగా కలసి వారి ఆనందంలో భాగమయ్యారు.అనంతరం నారంవారిగూడెం ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొని రేపు జరగనున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనను విజయవంతం చేయాలని ప్రజలకు నాయకులకు పిలుపునిచ్చారు.తదుపరి అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా "విద్యావారోత్సవాలు" పై నూతన ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో విద్యాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

అదేవిధంగా: వేదాంతపురం పాపిడిగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా అడుగులు వేశారు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించి ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాలు అందించే దిశగా ముందడుగు వేశారు.

అనంతరం :సమయంలో మండల వ్యాప్తంగా

పలు శుభకార్యక్రమాలలో పాల్గొని దీవెనలు అందజేశారు.

# ఉల్లాసంగా... ఉత్సాహంగా...



● కొనసాగుతున్న వేసవి ఆనంద శిబిరం..

సూర్యాపేట /నేరేడుచర్ల మే 13,(అక్షరం న్యూస్ ):

విద్యార్థుల ప్రతిభకు వేదికగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనేరేడుచర్ల పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి ఆనంద శిబిరం విద్యార్థుల కేరింతలతో సందడిగా మారింది. వేసవి సెలవులను సృజనాత్మకంగా, ప్రయోజనకరంగా గడపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ శిబిరానికి రోజురోజుకూ విద్యార్థుల హాజరు పెరుగుతుండటం విశేషం. విద్యార్థుల ఆసక్తులను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌లకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న తరుణంలో, అలాంటి అలవాట్లకు దూరంగా ఉంచి వారి శారీరక, మానసిక, సృజనాత్మక వికాసానికి తోడ్పడేలా ఈ వేసవి శిబిరం రూపుదిద్దుకుంది. క్రీడలు, యోగ, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, భాషా నైపుణ్యాల అభివృద్ధి వంటి విభాగాల్లో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నారు.ప్రతి రోజు ఉదయం నుంచే విద్యార్థులు పాఠశాలకు చేరుకొని ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తుండగా, యోగాభ్యాసంతో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందేలా శిక్షణ ఇస్తున్నారు. సంగీతం, నృత్య కార్యక్రమాల్లో చిన్నారులు చూపుతున్న ప్రతిభ అందరినీ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా డాన్స్ మాస్టర్ రాజు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ పాటలకు అందమైన స్టెప్పులు నేర్పిస్తున్నారు. పిల్లలలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీసేలా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు.

చిత్రలేఖన తరగతుల్లో విద్యార్థులు రంగులతో తమ భావాలను వ్యక్తపరుస్తూ అందమైన చిత్రాలను గీస్తున్నారు. భాషా నైపుణ్యాల సాధన కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో కథలు చెప్పడం, పద్యాల పఠనం, వ్యాసరచన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు సృజనాత్మకత కూడా మెరుగుపడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ... విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా కొత్త విషయాలు నేర్చుకునేందుకు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. విద్యతో పాటు కళలు, క్రీడల్లోనూ పిల్లలు రాణించేలా పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని, మరింత మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్. శౌరి, ఎం. బాలు, ఎన్.వి. సరిత తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ఆనందోత్సాహాలతో పాఠశాల ప్రాంగణం కళకళలాడుతూ నిజమైన "వేసవి ఆనంద శిబిరం"గా మారింది.

# నత్త నడకన ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవస్థ పడుతున్నారు రైతులు పేరుకుపోయిన ధాన్యం రాశులు



ఓదెల/పెద్దపల్లి మే 13(అక్షరం న్యూస్) నత్త నడకన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనుగోలు సెంటర్లలో పేరుకుపోయిన ధాన్యం అవస్థ పడుతున్న రైతులు పట్టించుకోని అధికారులు గన్ని సంచుల కోసం గావరపడుతున్న రైతులు అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు చివరికి గన్నిసంచటం దొరికిన కనికరించని హమాలీలు చర్యలు తీసుకోని సెంటర్ ఇన్చార్యులు తమ మాటలే శాసనం తాను చెప్పిన వారికి కాంట పెట్టాలి లేదంటే మొత్తం బంద్ చేయాలి ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో !ఓదెల మండలంలోని పలు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు ఆశతో తీసుకొచ్చిన వరి ధాన్యం కొనుగోలు కాక రోజులు తరబడి కేంద్రాల వద్దే పేరుకుపోతోంది. కొందరు రైతులు 20 నుంచి 25 రోజుల క్రితమే వడ్లు పోసినా ఇప్పటికీ తూకం వేయకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రాల వద్ద భారీగా ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. ఎండలో, గాలిలో వడ్లు బయటే ఉండటంతో నాణ్యత దెబ్బతింటుందనే భయం రైతులను వెంటాడుతోంది. తార్పాలిన్లు సరిపడా లేక కొంత ధాన్యం బహిరంగంగానే ఉంచాల్సి వస్తోంది. ఒకవైపు మొక్కజొన్న, మరోవైపు వరి ధాన్యం ఒకేసారి కేంద్రాలకు రావడంతో హమాలీలు, వాహనాలు అందుబాటులో లేక ఆలస్యం జరుగుతోందని తెలుస్తోంది. ధాన్యం అమ్మకాలు పూర్తికాకపోవడంతో రైతులకు డబ్బులు అందక అప్పుల భారం పెరుగుతోందని రైతులు వాపోతున్నారు. వెంటనే అదనపు సిబ్బంది, హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. అలాగే ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోట నుండి బీసీ రాజ్యాధికార పాదయాత్ర ప్రారంభం

-బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 13: బీసీల బతుకులు మారాలన్నా.. యువతకు ఉద్యోగాలు...బీసీలకు రాజకీయంగా వాటా దక్కాలన్నా.. బీసీ రిజర్వేషన్లు కాదు... బీసీ రాజ్యాధికారం రావడమే ఏకైక మార్గమని బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అద్య క్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు. మూడున్నర శతాబ్దాల క్రితమే బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్లో పాపన్న నిర్మించిన కోట నుండి హాలో బీసీ.. ఛలో వరంగల్ బీసీ రాజ్యాధికార పాదయాత్రను బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి ఆయనతో పాటు పల ఎవురు పూలమాలలు వేసి నివాళులరించారు. అనంతరం రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ బీసీ రాజ్యాధికారం రావాలంటే బీసీ ఓటర్లు చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని, బీసీ ఓట్లు బీసీలకు వేసేటట్లు మార్పు రావాలని, బీసీ రాజ్యాధికారం వస్తే బీసీలకు లభించే అద్భుత ఫలితాలను బీసీలకు వివరించాలని అన్నారు. మన ఓటు..మన అధికారం కోసమని బలంగా బీసీల హృదయాలలో నిలిచేటట్లు చైతన్యవంతులను చేస్తూ.. బీసీ రిజర్వేషన్లు వద్దు...బీసీ రాజ్యామే ముద .. అని బీసీలకు వివరించి, బీసీలంతా ఏకతాటిపై ఉంటే బీసీ రాజ్యాధికారం సాధించడమనేది పెద్ద సమస్య కానే కాదని ఆయ న అన్నారు. కార్యక్రమంలో బండి సాయన్న, తల్వార్ తాత, సిద్ధగోని మహేష్, డాక్టర్ విధ్యారాణి, కొండ లలిత, మధుసూదన్ గౌడ్, రాజు, మహేందర్, శివ, గౌడ సంఘం నాయకులు బాల్నే రాజయ్య. మీసాల రాజయ్య, బండమీది వెంకన్న, రంగు మ రళి, నాసగోని బుచ్చన్న. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా వివిధ శాఖల అధికారుల సమన్వయం


●పటిష్టమైన ముందస్తు ప్రణాళిక..

●క్షేత్రస్థాయి పర్యవేక్షణతో విజయవంతం

●చేయాలి... రాష్ట్ర డీజీపీ సీవీ.ఆనంద్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా వివిధ శాఖల అధికారుల సమన్వయం, పటిష్టమైన ముందస్తు ప్రణాళిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణతో విజయవంతం చేయాలని రాష్ట్ర డీజీపీ సీవీ.ఆనంద్ అధికారులు సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పోలీస్, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ లో డీజీపీ మాట్లాడి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో చెప్పటిన చర్యలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వివరిస్తూ.. గోవధను నిరోధించడానికి, అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ఏడు చెక్ పోస్టు ఏర్పాటు చేసి పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో కూడిన ఉమ్మడి బృందాలతో 24/7 తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పశువైద్యుల ధ్రువీకరణ పత్రాలు లేకుండా జంతువులను రవాణా చేస్తే జప్తు చేస్తున్నామని, అదేవిదంగా సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండి నిబంధనలకు అనుగుణంగా రవాణా చేసే వాహనాలకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు.అనుమానాస్పద చర్యలు, పశువుల అక్రమ రవాణాపై సమాచారం అందించడానికి పోలీసు కామాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659111 కు కాల్ చేయవచ్చని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఇప్పటికే గో రక్షక కమిటీలతో,ముస్లిం మత పెద్దలు, ఖురేసి కమిటీ సభ్యులతో వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి చట్టాన్ని చేతిలో తీసుకొని శాంతి భద్రతల సమస్య సృష్టించొద్దని అవగాహన కల్పించమన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు.గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి.. దానా అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు.వీడియో కాన్ఫిరెన్స్ లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, ఏసీపీలు రమణమూర్తి, సారంగపాణి, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరం

- అసంతృప్తిలో రాష్ట్ర రైతాంగం..
- విబిజిరాం జీ రద్దు కోరుతూ దశల వారీ పోరాటం
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో బాగం హేమంతరావు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

ఖమ్మం : మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరమని మోడీ పాలనకు రాష్ట్రాల ఎన్నికల గెలుపుతో మోడీ పాలనకు సానుకూలతగా భావించలేమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. బిజెపి గెలుపు వెనక అనేక పార్శ్వాలు దాగి ఉన్నాయని -ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు ఖమ్మం జిల్లా సమితి సమావేశం బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. పావులూరి మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ఓట్ల తొలగింపు, ఎన్నికల కమిషన్ విధానం, ప్రలోభాలు: తదితర అంశాలు బిజెపి గెలుపు వెనక దాగి ఉన్నాయన్నారు. దేశంలో ధరలు పెరిగిపోతున్నాయని ప్రతి సమస్యకు పరిష్కారం కర్మ ఫలమేనన్న వాదాన్ని బిజెపి తీసుకు వస్తుందని ఆయన తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా హిందుత్వ నినాదంతో ప్రజల మధ్య విభజన రేఖ తీసుకు. రావడం ద్వారా లబ్ది పొందుతుందన్నారు. లేబర్ కోడ్స్, విబిజిరాం జీ పథకాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలని హేమంతరావు తెలిపారు. లేబర్ కోడ్స్కు వ్యతిరేకంగా ఇప్పటికే యావత్ దేశ కార్మికులు పోరాటాలు సాగిస్తున్నారని రాజధాని ఢిల్లీ పరిసరాల్లోనే కార్మికులు నిరంతర పోరాటాలకు సిద్దమయ్యారని హేమంతరావు తెలిపారు. విబిజిరాం జీ పథకాన్ని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని దీనిని రద్దు చేసి యధావిధిగా మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, వివిధ దశల్లో ఆందోళన చేపడుతున్నామని హేమంతరావు తెలిపారు. ఈ నెల 15న మొదలై పథకం రద్దు చేసేంత వరకు ఆందోళన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర అసంతృప్తితో "ఉన్నారని ఒక పక్క రైతు భరోసా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం, మరో పక్క ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్లలో విఫలం కావడమే ఈ పరిస్థితికి కారణమని హేమంతరావు తెలిపారు. మొక్కజొన్నలు కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరగడంతో రైతులపై అదనపు భారం -పడుతుందని ఆయన తెలిపారు. రెండు నెలలు దాటిన ఇంత వరకు మొక్కజొన్న రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని ఆయన తెలిపారు. ధాన్యం రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. క్వింటాకు 10 కేజీల వరకు కోత విధించడంతో పాటు రోజుల తరబడి దిగుమతులు జరగడం లేదని ఎగుమతి ఖర్చు కూడా రైతులకు పెనుభారంగా మారిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రైతుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించేందుకు విస్తృత స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించాలని రైతుల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టిసారించాలని ఆయన సూచించారు. పార్టీ ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని హేమంతరావు కోరారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టగా ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ -మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు

- వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల .సంతోష్




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు మధిర రోడ్డు నందుగల ఇందిరమ్మ కాలనీ వద్ద టీజీ ఆర్టీసీ సంస్థ వారు రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల .సంతోష్ విజ్ఞప్తి మేరకు స్థానిక ఎమ్మెల్యే మాలో తు రామదాసు నాయక్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి వైరాలో ఇందిరమ్మ కాలనీ నందు దాదాపు 250 కుటుంబాలు నివసిస్తాయని ఇక్కడ నుండి ప్రజలు పనుల కోసం ఉదయం ఖమ్మం మరియు ఇతర ప్రాంతాలకు వెళ్తారని కావున ఇందిరమ్మ కాలనీ వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు ఈరోజు ఆర్టీసీ అధికారులు రిక్వెస్ట్ ఆఫ్ బోర్డ్ ను ఏర్పాటు చేసి నేటి నుండి అన్ని బస్సులను ఇక్కడ ఆపేందుకు అనుమతిని ఇచ్చారు ఇరికోస్ బస్ స్టాప్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీవాసులు దారగాని చంద్రం, గుర్రం పూర్ణ, బొజ్జ గాని రామకృష్ణ, పందిళ్ళ శ్రీను, తీకారం అరుణ, నోసిన లలిత, దార కాని సాయి, గుర్రం కుమారి, పద్మ, భ్రమరాంబ, మాదం వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు రామకృష్ణ ముదిగొండ మహేష్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ

- కనబరిచిన వారికి ఘన సన్మానం ..
- వాణి వివేకానంద విద్యాలయంలో
- అట్టహాసంగా కొనసాగిన కార్యక్రమం..
- ముఖ్య అతిధి గా హాజరైన మున్సిపల్
- చైర్ పర్సన్ కాపా చంద్రకళ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

వాణి వివేకానంద విద్యాలయంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది పది ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మాడుగుల కీర్తి ప్రణవి 582/600, ఓగిరాల జాహ్నవి 579/600, చెంగల ఉషశ్రీ 577/600, కనగంటి తేజశ్రీ 572/600 లకు మరియు 2023 24 లో ఇదే పాఠశాలలో చదివి 10/10 ర్యాంక్ సాధించి ఇంటర్మీడియట్లో హెచ్ ఈ సి విభాగం స్టేట్ ర్యాంక్ 985/1000 సాధించిన నిబానపుడి మణి సంపన్న కు ప్రత్యేక సన్మాన కార్యక్రమం ప్రోత్సాహక నగదు బహుమతి 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని పాఠశాల ఆధ్వర్యంలో మరియు గుత్తికొండ శివన్నారాయణ లక్ష్మీ దంపతులు వారి నాయనమ్మ అయినటువంటి కీర్తిశేషులు గుత్తికొండ రవా మణెమ్మ గారి స్మృత్యర్థం వారి పేరు మీద అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ గారు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది ఈ యొక్క సన్మాన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో వాణి వివేకనంద విద్యాలయం విద్యార్థులు వైరా నియోజకవర్గస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం పాఠశాల కి గర్వకారణం అని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగటం చాలా సంతోషకరమని భవిష్యత్తులో కూడా ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహించడానికి ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఆమె తెలియజేశారు ప్రోత్సాహక నగదులో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి 15000 రూపాయలు రెండవ ర్యాంకు విద్యార్థికి 12,000 మూడో ర్యాంకు విద్యార్థికి 10000

4 వ ర్యాంక్ విద్యార్థికి 5000, 550 పైగా సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు అందజేయడం జరిగింది అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ లిచుండూరు కోటేశ్వరావు సార్లి మరియు లివాణి మేడంలి మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని చదువుతోపాటు క్రమశిక్షణ మరియు అనేక రంగాలలో మొదటి ర్యాంకులు సాధిస్తున్నారని తెలియజేయుటకు మేమంతా గర్వపడుతున్నామని ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాప మురళి కృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర శ్రీధర్, గింజుపల్లి జనార్ధన్, లింగన్నపేట సర్పంచ్ చంగల పరుశు రాం ఉపాధ్యాయుని,ఉపాధ్యాయుని విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు విద్యార్థులు విద్యాభివృద్ధికి తోడ్పడాలి

- పాఠశాలలో విద్యార్థులు నమోదు పెంచాలి..
- మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో
- సర్పంచులకు విద్య పైఅవగాహన సదస్సు ..
- విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధన చేయాలి ..
- మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13( అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలలో భాగంగా ఈరోజు వైరా మండల విద్యాశాఖ, మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో సర్పంచులకు వైరాలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద విద్య పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో వైరా మున్సిపాలిటీ చైర్మన్ డా. కాపా చంద్రకళ మాట్లాడుతూ ప్రతి సర్పంచి తల్లిదండ్రులతో సత్సంబంధాలను కలిగి విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి తోడ్పడాలని అలా అని ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టేటువంటి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ వంటి పాఠశాలల తో పాటు ఈ విద్యా సంవత్సరం ఉదయం ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అలాగని మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వారికి కూడా అందజేస్తున్నారని అలాగే 22 వస్తువులతో కూడిన ఎడ్యుకేషన్ కిట్ ని కూడా త్వరలో విద్యార్థులకు అందజేయనున్నదని గ్రామ ప్రథమ పౌరులుగా గ్రామంలో ఉన్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైనటువంటి ఆహారం, క్రమశిక్షణ ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులతో కూడిన బోధనను కలిగి ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రతి ఒక్కళ్ళకి నమ్మకం కలిగించి విద్యార్థులు నమోదును పెంచుటకు కృషి చేయాలని వివరించారు. అలాగే గ్రామాలలో ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల పట్ల మరియు యువతలో వచ్చేటువంటి మార్పును గమనిస్తూ ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల్లో సెల్ మరియు డ్రగ్స్ పట్ల కలిగే వ్యామోహాలకు దూరంగా ఉండేటట్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీ సక్రియ ఎంపీఓ రాజేశ్వరి, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంతబోయిన సత్యనారాయణ, జి మాధవరావు, ఏ ఏ పీ సి చైర్మన్లు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ లో బాలికలు రాణించాలి

. డిప్యూటీ మేయర్ సిరిపరపు లలిత కుమారి...... బహుమతి

- ప్రధానం చేసిన కార్పోరేటర్లు సింధు తపస్విని, నూకల సరిత ....




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు పాల్వంచ, శ్రీనివాస్ కాలనీలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్లో నిర్వహించిన ఈ పోటీలకు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీమతి సిరిపురపు లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరై ఒలింపిక్ జెండా ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలురతో పాటు బాలికలు కూడా అధిక సంఖ్యలో అథ్లెటిక్స్లో పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు వందమంది క్రీడాకారులు పాల్గొనడం ఆనందదాయకమని, ఎండను సైతం లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు వరుసగా రాష్ట్ర ఛాంపియన్లుగా నిలుస్తుండటం గర్వకారణమని, అదే స్ఫూర్తితో రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని కోరారు. పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు అంతర్జాతీయ క్రీడాకారిణి, ఏడో డివిజన్ కార్పొరేటర్ సింధు తపస్విని మరియు ఐదో డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత బహుమతులు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ అందజేశారు. సింధు తపస్విని మాట్లాడుతూ ఉత్తమ శిక్షణ, కఠోర శ్రమ, ఏకాగ్రతతో సబ్ జూనియర్ స్థాయి నుంచే అథ్లెటిక్స్లో శిక్షణ పొందితే అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నూకల సరిత మాట్లాడుతూ సబ్ జూనియర్ స్థాయి నుంచే అథ్లెట్లు రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని సూచించారు. మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్లో జరగనున్న రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ కోచ్లు డి. మల్లికార్జున్, ఎర్రయ్య నిర్వహించారు.

## రెడ్డిగూడెం గ్రామంలోఉపాధి హామీ కూలీలకు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

చేసిన సర్పంచ్ మోదుగు తిరుమలరావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కొడవటిమెట్ట గ్రామ సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు గ ఉప సర్పంచ్ పైడిపల్లి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రామ ఉపాధి హామీ కూలీలకు పులిహోర మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు జిల్లా కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి రవి, పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, పంచాయతీ వార్డు సభ్యులు, ఈసీ అరుంధతి టి ఏ సునీత, ఎఫ్ ఎ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెదుగు తిరుమల్ రావు ఉపాధి హామీ కూలీలు వేసవి ఎండల్లో పలు జాగ్రత్తలు పాటించి, పనులు చేసుకోవాలని సూచించారు. మంచినీరు, మజ్జిగ ప్యాకెట్ల సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మాకెంతో ఆనందంగా ఉంది ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఉపాధి హామీ కూలీలు సంతోషం వ్యక్తం చేశారు,

# క్రిమినల్ కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే

- తనపై తప్పుడు కేసులు పెట్టారు ..
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13( అక్షరం న్యూస్)

హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరైన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తో పాటు న్యాయవాది - ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు కాన్సిరాం నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు చందర్ నాయక్ లు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో నమోదైన క్రిమినల్ కేసుకు సంబంధించి వారు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3 టోన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసు కు సంబంధించిన విచారణకు హాజరయ్యారు. వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ కేసులు రాజకీయ ప్రేరేపితమని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఒత్తిడి మేరకు తమపై తప్పుడు కేసులు పెట్టారని పేర్కొన్నారు ప్రజా క్షేత్రంలో అనునిత్యం ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే గత ప్రభుత్వంలో పోరాటాలు చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి వెంట న్యాయవాదులు విశ్వేశ్వరరావు ఎల్లంకి వెంకటేశ్వరరావు గూగులోతు కృష్ణ ,అర్జున్ రావు తదితరులు ఉన్నారు.

# శ్రమశక్తి పురస్కార గ్రహీత కొత్త సీతారాములును సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు.




.ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా కలిగిన తమకు సముచిత న్యాయం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు మేకల భిక్షమయ్య, కేదాసు నర్సయ్య, కలిశెట్టి విజయ్ కుమార్, గట్టు

మోహన్ రావు తదితరులు డిమాండ్ చేశారు. మున్నూరుకాపులం సుమారు 40 లక్షల మంది ఉంటే కులగణన సందర్భంగా కేవలం 13 లక్షలు అని మాత్రమే చూపించడం తీవ్ర విచారకరమన్నారు.ఐఎన్టీయుసీ రాష్ట్ర నాయకులు, శ్రమశక్తి పురస్కార గ్రహీత కొత్త సీతారాములును మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఖమ్మం బురహాన్ పురంలోని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ నివాసంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి నగరంలోని పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రిమండలిలో మున్నూరుకాపు నాయకుడికి స్థానం కల్పించకపోవడం బాధాకరమన్నారు. మున్నూరుకాపు ఎమ్మెల్యేను మంత్రివర్గంలోకి వెంటనే తీసుకోవాలని,రాష్ట్ర స్థాయిలో నియమించే నామినేటెడ్ పదవుల్లో ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గాంధీ, భిక్షమయ్య, నర్సయ్య, విజయ్ కుమార్ తదితర ప్రముఖులు కోరారు. సీతారాములు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆకుతోట రాజశేఖర్, ముత్యం కొండల్ రావు,గుండపనేని నర్సింహారావు, గుండ్లపల్లి శేషగిరిరావు, ప్రతాపనేని నాగయ్య, ముత్యాల గోవర్ధన్, గొట్టం శ్రీనివాసరావు,అన్నం వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ లక్ష్మీనారాయణ,మేకల నాగేందర్, పగడాల మోహన్ రావు, దాసరి మధు, గుండపనేని రాజా,కూరాకుల మోహన్ రావు,ద్రాక్షపల్లి రాంచందర్, లింగాల పద్మారావు, గొగం సురేష్, రామిశెట్టి తిరుపతి రావు, పద్మం వెంకటేశ్వర్లు, ముత్యం కొండలరావు, వాసంశెట్టి రామారావు, గడియాల మధు,కోరం ఉప్పలయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, కల్లూరి సోమయ్య, కమటం అప్పారావు, ఆకుల సురేష్, నామాల అశోక్,వనం శ్రీనివాసరావు, ఉపేందర్ రావు (టీచర్), విష్ణు (పద్మా ఫ్లెక్సీ), బొమ్మిశెట్టి ఉపేందర్, పెద్దినేని శరత్, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు హాజరై సీతారాములుకు సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# వృద్ధ దంపతులకు నెలకు రూ.10 వేల భృతి

రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట మే 13/ అక్షరం న్యూస్ :- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన వృద్ధ దంపతులకు జిల్లా అధికారుల చొరవతో న్యాయం జరిగింది. కుటుంబ ఆస్తి విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ, పోషణ లేక ఇబ్బంది పడుతున్న సామ చొక్కారెడ్డి (83) దంపతులు సీనియర్ సిటిజన్ సంఘాన్ని ఆశ్రయించారు. సంఘం నాయకులు విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆర్డీఓతో విచారణ జరిపించారు. విచారణ అనంతరం వృద్ధ దంపతులకు ప్రతి నెల రూ.10 వేల పోషణ భృతి చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో బాధితులు జిల్లా కలెక్టర్, సీనియర్ సిటిజన్ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సేవా పథం లో 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు

- విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవాలి
- తల్లిదండ్రులకు కలలను సాకారం చేయాలి
- 20వ వార్డ్ లో టెన్త్ క్లాస్ పాసైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం..
- విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు అందజేత..
- ముఖ్య అతిథిగా డాక్టర్ కాపా మురళీకృష్ణ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు సేవాపథలో కొనసాగుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నారు.వైరా మున్సిపాలిటీ లోని 20 వార్డులో ఇటీవల పదవ తరగతి ఫలితాలలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు ఆ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు, డాక్టర్ మురళీకృష్ణ అందజేశారు. ముందుగా వారిని ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం వారిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మరింత విద్య మెరుగుపరుచుకునేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువులు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా, కాదు ఇష్టంగా న్నారు. అలాగే మీ తల్లిదండ్రుల కష్టం వృధా చేయకుండా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పెనుగొండ ఉపేందర్ రావు, వంకడూత్ బిక్యా, తేజవత్ నాగేశ్వరావు, హుస్సేన్, పృధ్వి దుర్గా నాయక్, దర్గయ్య, రమేష్, తేజావత్ బాల్య,గోపి నాగేశ్వరావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నేడు పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ రాక

- కొనుగోలు ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్న మంత్రులు
- వివరాలు ?వెల్లడించిన...
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)

?పాలేరు : పాలేరు నియోజకవర్గ పరిధిలోని పాలేరు గ్రామంలో ఇటీవల ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం సందర్శించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు మంత్రులు నేరుగా కొనుగోలు కేంద్రానికి చేరుకుంటారన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ ఏ విధంగా జరుగుతోంది? మద్దతు ధర అమలులో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా? అన్న అంశాలను మంత్రులు స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు వంటి ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, , రైతు సోదరులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఇంటింటి సర్వే జనాభా లెక్కల సేకరణ ను ప్రారంభించిన

- బిల్లిపాడు సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 13 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామపంచాయతీలో ఇంటింటి సర్వే జనాభా లెక్కల సేకరణ చేసిన స్కూల్ సిబ్బంది టీచర్స్ అలాగే బిల్లుపాడు గ్రామ సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు,గ్రామపంచాయతీ కార్యదర్శి బి. సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఇంటింటి సర్వే జనాభా లెక్కల సేకరణ లో ప్రజలందరూ పాల్గొని

విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ బిల్లుపాడు గ్రామ పెద్దలు సామినేని రామప్పరావు జక్కంపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# నీళ్ల కోసం నిత్యం తపన - ఆయనే మా నీళ్ల ఐలన్న

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి సోమన్న.



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 13 : అక్షరం న్యూస్ : నీళ్ల ఐలన్న : పొలం ఎండితే రైతు కన్నీరు, చెరువు నిండితే ఊరంతా పండుగ. అందుకే మా ఐలన్న నీళ్ల కోసం నిత్యం తపన - ఆయనే మా నీళ్ల ఐలన్న.

సొంత సేవలు:బిప్రభుత్వ డబ్బు కోసం చూడకుండా, సొంత జేబులోంచి ఖర్చు పెట్టి 108 సేవలు చేస్తున్న ఆపద్బాంధవుడు మన బీర్ల ఐలయ్య.


మార్నింగ్ వాక్ నాయకుడు: ఆఫీసుకు రమ్మని పిలవడు, జనం ఇబ్బంది పడకూడదని తానే మార్నింగ్ వాక్‌తో వీధుల్లోకి వచ్చి సమస్యలు వినే ప్రజా నాయకుడు మన ఐలన్న అని అన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలే తన కుటుంబం“నీళ్ల కోసం నిద్ర హారాలు మానేవాడు, ప్రజల కష్టం తీర్చడానికి సొంత సొమ్ము ఖర్చు పెట్టేవాడు, ఉదయాన్నే వాక్‌తో జనంలో కలిసేవాడు - అందుకే ఆయన పేరు బీర్ల ఐలయ్య. ఒక సామాన్య నాయకుడిగా ప్రోటోకాల్ లేదు, హడావుడి లేదు - మార్నింగ్ వాక్‌లోనే జనం మనిషి మన ఐలన్న. అపర భగీరథుడు: ఆలేరు ప్రజల అణువణువునా కొలువై ఉన్నవాడు. అందరికీ ఆదర్శవంతుడు మా ఐలన్న.టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ , గుండాల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి సోమన్న అన్నారు.

# మార్నింగ్ వాక్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 13 : అక్షరం న్యూస్ - : బుధవారం రోజున యాదగిరిగుట్ట పట్టణంలోని 9వ, 10వ, 12వ వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తూ ఉదయం 6 గంటల నుంచే ఆయా వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి వంటి సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ముందుగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి, అనంతరం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు, ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మార్నింగ్ వాక్ కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# హమాలీలు లేక నిలిచిపోయిన అన్‌లోడింగ్ పనులు



రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట మే 13/అక్షరం న్యూస్ :- ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గోదాం వద్ద హమాలీలు అందుబాటులో లేకపోవడంతో అన్‌లోడింగ్ పనులు నిలిచిపోయాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ధాన్యం లోడుతో కూడిన లారీలు గోదాం వద్ద గంటల తరబడి నిలిచిపోయి ఉండటంతో డ్రైవర్లు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోదాంలో సరిపడా హమాలీలు లేకపోవడం వల్ల ధాన్యం దిగుబడి ప్రక్రియ ఆలస్యమవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ధాన్యం నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అదనపు హమాలీలను ఏర్పాటు చేసి అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

# బండి సంజయ్ కుమారుడిని విచారణకు అప్పగించాలి

- విచారణతోనిజాయితీని నిరూ పించు కోవాలి.
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక డిమాండ్.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్ / మే 13 / అక్షరం న్యూస్ –:

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై వస్తున్న తాజా ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ టీపీపీసీ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక ఘాటుగా స్పందించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బండి సంజయ్ అనుసరిస్తున్న ద్వంద్వ నీతిని ఎండగట్టారు. సొంత కుమారుడు బండి భగీరథ అకృత్యాలపై సమాధానం చెప్పలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు బండి సంజయ్ 'ధర్మం' ముసుగులో డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. కరీంనగర్‌లో నిన్న జరిగిన హిందూ ఏక్తా యాత్రలో సంజయ్ చెప్పిన ప్రవచనాల్లో ఒక్కటైనా తన కుమారుడికి వర్తిస్తుందా? తన సొంత కుమారుడిని క్రమశిక్షణలో పెట్టలేని వ్యక్తి, సమాజాన్ని ఉద్ధరిస్తానంటే నవ్వొస్తోంది. రాజకీయాల్లో నీతి సూత్రాల గురించి మాట్లాడే ముందు కుమారుడిని అదుపులో పెట్టుకోవాలని అన్నారు. సంజయ్ కుమారుడిపై వస్తున్న ఆరోపణలను దమ్ముంటే బహిరంగంగా నిజాన్ని నిరూపించుకోవాలని రాజేష్ కాశిపాక నిలదీశారు. ఇతరుల మీద విమర్శలు చేసేటప్పుడు ధర్మం, న్యాయం గురించి మాట్లాడే బండి సంజయ్, ఇప్పుడు తన కుమారుడి విషయంలో వస్తున్న ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తప్పు చేయలేదని నమ్మకం ఉంటే విచారణకు సహకరించి నిజాన్ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తిగా కుటుంబ సభ్యుల ప్రవర్తనపై వస్తున్న ఫిర్యాదులకు తెలంగాణ సమాజానికి, కరీంనగర్ పార్లమెంటు ఓటర్లకు, ప్రజలకు ఖచ్చితంగా సమాధానం చెప్పాల్సిన భాధ్యత సంజయ్ పై ఉందని అన్నారు. అధికారంలో ఉన్నామన్న అహంకారంతో చట్టం నుండి తప్పించుకోవచ్చని భావిస్తే అది భ్రమే అవుతుందని అన్నారు. సామాన్యులకు ఒక న్యాయం కేంద్ర మంత్రి కుమారుడికి ఒక న్యాయం ఉండదని కాశిపాక స్పష్టం చేశారు. వేదికలెక్కి ధర్మం గురించి సంస్కారం గురించి నీతులు చెప్పే బండి సంజయ్ కి తన కుమారుడి వికృత చేష్టలు కనిపించడం లేదా? సంస్కారం లేకనే మీ కుమారుడు ఇలా రెచ్చిపోతున్నారా అని కాశిపాక నిలదీశారు. ఊరూరా ప్రవచనాలు చెప్పే ముందు తన ఇంట్లో జరుగుతున్న వాస్తవాలను గమనించాలని సూచించారు. ఎదుటివారిపై విమర్శలు చేసేటప్పుడు ప్రతిదానికి దమ్ము, ధైర్యం, మొగిడివైతే అని సవాళ్లు విసిరే బండి సంజయ్.. నీ కొడుకు చేసిన అరాచక పనులకు సమాధానం చెప్పలేక ప్రవచనాల వెనుక దాక్కుంటున్నావా అని అన్నారు. పక్కోడి ఇంట్లో చిన్నతప్పు జరిగితేనే చిందులేసే నువ్వు, మీఇంట్లో జరుగుతున్న అధర్మాన్ని చూసి ఎందుకు నోరు మెదపడం లేదని రాజేష్ కాశిపాక డిమాండ్ చేసారు. ధర్మం అంటే కేవలం రాజకీయాల కోసం యాత్రలు చేయడం కాదని, తప్పు చేసిన వారు తన కుమారుడైనా సరే ఖండించడమని పేర్కొన్నారు. కుమారుడి ఆగడాలను కప్పిపుచ్చుకుంటూ, బయట నీతులు చెప్పడం కేవలం రాజకీయ అవకాశవాదమే అని కాశిపాక ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కి ధర్మంపై అంత చిత్తశుద్ధి ఉంటే, మొగిడివైతే, నీకు దమ్ము, ధైర్యం, ఉంటే ఇవాళ్ళ తెలంగాణ సమాజం ముందు మీ కుమారుడిని విచారణకు అప్పగించి నీ నిజాయితీని నిరూపించుకో అని కాశిపాక సవాలు విసిరారు. లేనిపక్షంలో ఈ వ్యవహారంపై బండి సంజయ్ తక్షణమే ప్రజలకు, బాధితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజేష్ కాశిపాక డిమాండ్ చేశారు. నీ కుమారుడు నిర్దోషి అయితే విచారణకు సిద్ధపడాలి. అంతేకానీ అధికారంతో నిజాన్ని నొక్కేయాలని చూస్తే తెలంగాణ సమాజం ఊరుకోదు. దమ్ముంటే నిజాన్ని నిరూపించుకో! అని కాశిపాక హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గేదే లేదని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుందని రాజేష్ కాశిపాక ఈ సందర్భంగా తెలిపారు

## సింగరేణి సంస్థ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం కృషి చేస్తుంది.. ఎండి రజాక్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 13 / అక్షరం న్యూస్ –:

సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, తెలియజేశారు. రుద్రంపూర్ లో ఐఎన్టీయూసీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు అడ్వైజర్ కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సింగరేణి సంస్థ సీఎండి ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది, గతంలో సంవత్సరానికి 100 మస్టర్లు చేస్తే ఉద్యోగులకు ఆరోగ్యం బాగా లేకపోయినా ఏ ఇబ్బంది ఉన్నా ఉద్యోగ భరోసా ఉండేది కానీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘం గా వచ్చిన తర్వాత సంవత్సరానికి 150 మాస్టర్లు చేయాలని నిబంధన పెట్టడంతో ఉద్యోగులకు చాలా ఇబ్బంది కలుగుచున్నది. ముఖ్యంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆందోళనలనలు, పలు సమస్యలు, కారుణ్య నియమకాలు, సొంతింటి పథకం, మారుపేరుల సమస్యలపై, సంస్థ అభివృద్ధి తో సంబంధించిన అంశాలను సుదీర్ఘంగా చర్చించడం జరిగింది, ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు సీఎం సలహాదారులు మరియు సీఎన్ఎండి సానుకూలంగా స్పందించడం జరిగింది, అదేవిధంగా ఉద్యోగుల పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ సింగరేణి సంస్థ చెల్లించే విధంగా సొంతింటి కల నెరవేరేలా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా, కొత్త గనులు ప్రారంభించకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిపోతున్న నేపథ్యంలో వెంటనే కొత్త గనులను ప్రారంభించా లని డిమాండ్ చేయడం జరిగింది, సింగరేణి సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి అలాగే రాష్ట్ర మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని తెలియజేశారు. అలాగే డిఎల్ఆర్ కార్మికుల కనీస పనికి కనీస వేతనం వచ్చే విధంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ అడ్వైజరి కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ కు అభినందనలు తెలియజేసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, ఏం.కొమరయ్య, మేంగని అశోక్, భీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలుక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎం.డి సత్తార్ పాష, ఈ. మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, కే కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వై.శంకర్, దుర్గాసింగ్, కలవల శ్రీనివాస్, బొజ్జ వెంకటస్వామి, కోలుగూరి వెంకటస్వామి, సీతారాం, నాయకులు ఆర్.చంద్రశేఖర్, రాజేందర్, కే రాజు, ఎండి రఫీ, ఈ.అశోక్, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథ విషయం మీద డిజిపి కి కంప్లయింట్ ఇచ్చిన బిఆర్ఎస్ మహిళ నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 13 : అక్షరం న్యూస్ – : బుధవారం రోజు బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ విషయం మీద డిజిపి సి వి ఆనంద్ ని కలిసి కంప్లయింట్ ఇచ్చిన బిఆర్ఎస్ మహిళ నాయకులు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి , మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ , మాజీ జెడ్పీ ఛైర్మన్ తుల ఉమ , బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్ లలిత రెడ్డి. అనంతరం మీడియాతో గొంగిడి సునిత కామెంట్స్... కేసు అయ్యి వారం రోజులు గడిచిన కాని వెనువెంటనే చర్యలు తీసుకోవడం లేదని డిజిపి దృష్టికి తీసుకెళ్లాము అని అన్నారు. వెంటనే ట్రేస్ ఔట్ చేసి అరెస్టు చేస్తాను అని తెలిపిన డిజిపి .బండి సంజయ్ నిన్న జరిగిన హిందూ ఏక్తా యాత్రలో అందరూ చూస్తుండగానే బహిరంగంగా ఎవరైతే నా కొడుకు మీద మాట్లాడుతున్నారో వాళ్ళ అంతు చూస్తామంటూ పార్టీ శ్రేణులను రెచ్చగొడుతు రౌడీయిజం చేసే ప్రయత్నం చేస్తున్నారని డిజిపి కి తెలియజేసము...–వాస్తవంగా పోక్సో కేసు బండి సంజయ్ మరియు సంగప్ప గార్ల పైన కావలసిన అవసరం ఉన్నది, ఏప్రిల్ 22 నుండి 26 మధ్య స్వయంగా వీరిద్దరు ఇన్వాల్వ్ అయ్యారు..–పేట్ బషీర్బాగ్ లో ఉన్న పోలీస్ యంత్రాంగం సి ఐ గాని ఏ సి పి గాని దీని పైన దృష్టి పెట్టలేదు అని అన్నారు., కేసు పెట్టడానికి వెళ్లిన బాధితురాలిని తన తల్లిని రాత్రి 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు కూర్చోబెట్టుకొని దారి మళ్లించే ప్రయత్నం చేశారు అని వారు ఆరోపించారు.–కొందరు బిఆర్ఎస్ పార్టీ వాళ్ళే మాట్లాడుతున్నారని అంటున్నారు, అవును బిఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉంది, బిఆర్ఎస్ పార్టీకే ప్రజల పట్ల శ్రద్ధ ఉంది, బిఆర్ఎస్ పార్టీకే ప్రజలను రక్షించుకోవాలి, కాపాడుకోవాలనే శ్రద్ధా ఉంది కాబట్టే మాట్లాడుతున్నాము అని అన్నారు..–బిజెపి పార్టీలో ఉన్న వాళ్లు తప్పు చేశారు కాబట్టి మాట్లాడలేకపోతున్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కేసును నీరుకార్చే ప్రయత్నం చేశారు కాబట్టి మాట్లాడుతలేరని చెప్పారు.. –గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక కేసు జరిగితే సీతక్క ఇష్టం ఉన్నట్లు మాట్లాడారు, ఈరోజు సీతక్క నోరు ఎందుకు మూగబోయింది ఒక ఆడ పిల్లకి అన్యాయం జరిగితే మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న మీరు ఎందుకు స్పందిస్తలేరని మండిపడ్డారు..– బుధవారం రోజు డిజిపి దృష్టికి అన్ని విషయాలు తీసుకెళ్లి ఆ అమ్మాయికి, వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని గొంగిడి సునిత మహేందర్ రెడ్డి తెలిపారు.

## బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలి

- బండి బెదిరింపు వ్యాఖ్యలు సరికావు.
- ప్లకార్డులతో నిరసన తెలిపిన జేబీపీ శ్రేణులు.
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 13 / అక్షరం న్యూస్ –: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపి)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన బండి సంజయ్ తనయుడిపై ఫోక్సో కేసు నమోదై ఐదు రోజులు గడుస్తున్నా నిందితున్ని అరెస్టు చేయకపోవడం లోని ఆంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు!!??కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు కలిసి ఈకేసును నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.బాధ్యతగల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ తన కొడుకుని పోలీసులకు చిక్కకుండా దాచిపెట్టి తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారని నిలదీశారు. నిజంగా బండి సంజయ్ కు ఈ కేసులో ప్రమేయం లేకపోతే రోజు పలికే భద్రాచల శ్రీ రామచంద్రుని మీద ప్రమాణం చేసి భాధితురాలితో కానీ,భాధితురాలి కుటుంభ సభ్యులతో కానీ మాట్లాడలేదని ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు.నిన్న బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కేసును నిర్వీర్యం చేసేలా అధికారులను, రాజకీయ పార్టీలను బెదిరించే ధోరణితో ఉన్నాయని తక్షణమే హైకోర్టు జోక్యం చేసుకొని బండి సంజయ్ పై సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం తూతూమంత్రంగా సిట్ వేసి చేతులు దులుపుకోవడం సరైంది కాదని దెప్పిపొడిచాడు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఈ విషయంలో ఎంత బద్నాం కావాలో అంత అయిందని, ఇప్పటికైనా సోయి తెచ్చుకుని బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, వినయ్, సోనూ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం కాక రైతుల ధర్నా



రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట మే 13/ అక్షరం న్యూస్ :– మండలంలోని పొత్తూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో గ్రామ రైతులు ఆందోళనకు దిగారు. బుధవారం గ్రామ బస్టాండ్ చౌరస్తా వద్ద గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని – శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రారంభించినా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న ఎమ్మార్వో ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని, లారీలు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తాత్కాలికంగా ధర్నాను విరమించారు. అయితే మరో రెండు రోజులలోపు ధాన్యం కొనుగోలు ప్రారంభం కాకపోతే పెద్ద ఎత్తున వంటావార్పు కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, వార్డు సభ్యులు తోడేటి సతీష్, బండారి మౌనిక మల్లేశం, ఏనుగుల మమత నవీన్ కుమార్, దయ్యాల చంద్రమౌళి, వడియాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై ఎమ్మెల్యే నిర్లక్ష్యం : సిద్ధం వేణు



రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట మే 13/అక్షరం న్యూస్ :–

ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ జిల్లా ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై విమర్శలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించడం లేదన్నారు. ఇసుక రవాణాపై ఉన్న శ్రద్ధ ధాన్యం తరలింపుపై లేదని ఆరోపిస్తూ, తాత్కాలికంగా ఇసుక రవాణా నిలిపివేసి లారీలను ధాన్యం తరలింపుకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి రెండు లారీలు కేటాయించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి, ఉపసర్పంచుల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు ఎండి. సాదుల్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎంద్ర చందన్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెరుకుపల్లి ఇంద్రసేనారెడ్డి, తోట తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609